





# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 140, పేజీలు - 08

శనివారం, సెప్టెంబర్ 21, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







# జర్నలిస్టులపై బీఆర్ఎస్ గుండాల దాడి

## బిల్డర్ల ముసుగులో బీఆర్ఎస్ గుండాలు

- అక్రమ నిర్మాణాలపై రాస్తే చంపేస్తామంటూ బెదిరింపులు
- మూడు నెలలుగా పత్రికలలో కథనాలు వస్తున్న స్పందించని జిహెచ్ఎంసి అధికారులు
- అధికారుల అండ చూసుకొని రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణాల బిల్డర్లు
- అక్రమ నిర్మాణాలపై మూడు నెలలుగా కథనాలు వస్తున్న స్పందించని జోనల్ కమిషనర్ రవి కిరణ్








పద్మారావు నగర్‌లో అధికారులు చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు ఆగడం లేదు గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరిగిన దాడులు తిరిగి పునరావృత్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా దాడులు చేస్తుంది బీఆర్ఎస్ గూండాలే. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలవడంతో వాళ్ల అనుచరులు గూండాయిజం చేస్తూ అది కూడా అవినీతి అక్రమాలపై కథనాలు రాసినందుకు దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమో అర్థం కాని పరిస్థితి. బేగంపేట సర్కిల్ పరిధిలోని పద్మారావు నగర్ లో 6-1-339/7 పక్కన 2 అంతస్తులకు అనుమతులు తీసుకొని ఐదు అంతస్తుల రెండు అక్రమ అపార్ట్మెంట్ లు నిర్మిస్తున్నారని జూలై 15నాడు, జులై 24 నాడు కథనాలు రాయడంతో అప్పుడు ఏసీపీగా ఉన్న క్రిష్టఫర్ కూల్చివేత్తలు చేస్తామని తెలిపారు. అయితే రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో ఇప్పటివరకు ఎలాంటి కూల్చివేతలు చేయలేదు. ఈ అక్రమ నిర్మాణం పై జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు పలుమార్లు సామాజిక మధ్యమాల ద్వారా ఫిర్యాదులు చేసిన జోనల్ కమిషనర్ స్పందించలేదు. అయితే నిర్మాణం ఇంకా కొనసాగుతుండడంతో సెప్టెంబర్ 19 నాడు మరొక కథనం రావడం జరిగింది. అక్రమ బిల్డర్లుగా వ్యవహరించే గూండాలకు కోపం


ప్రజాప్రశ్న

పద్మారావు నగర్ లో భారీ అక్రమ నిర్మాణం

జూలై 15 నాడు వచ్చిన కథనం

వచ్చింది. దానితో ఇంకేముంది రౌడీలను ముందుకేసి అక్రమ నిర్మాణదారుడైన బిల్డర్ శరత్ మిశ్రా మాట్లాడాలని ఫోన్ చేయడంతో తార్నాక తాజా కిచెన్ వద్ద కలుస్తామని జర్నలిస్టులు తెలిపారు.

అక్కడికి వచ్చిన బిల్డర్ శరత్ మిశ్రా జర్నలిస్టులతో మాట్లాడుతుండగా ముందుగా పథకం ప్రకారం అక్కడే మాటు వేసి కూర్చున్న శరత్ మిశ్రా సంబంధించిన గూండాలు రవి, అతని స్నేహితుడు మాట్లాడుతున్న జర్నలిస్టులపై అసభ్య పదజాలాలతో దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారు. పిడిగుద్దులు గుద్దుతూ నా నిర్మాణంపై కథనాలు రాస్తావా రా ఎంత ధైర్యం నాకు ఉన్న అండదండలు ముందు ఏ అధికారి చర్యలు తీసుకుంటాడని అనుకుంటున్నావు నువ్వు ఎంత నీ బతుకెంత, చంపేస్తాం అంటూ బెదిరింపులకు దిగారు. అక్కడి నుండి వెళ్ళిపోడానికి ప్రయత్నించిన జర్నలిస్టులను వెళ్లకుండా అడ్డుకొని మరి దాడులకు పాల్పడ్డారు.

### టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించలేదు..

మూడు నెలలుగా వస్తున్న కథనాలపై బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ ఎందుకు స్పందించలేదని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. లంచాలు ఎంత భారీగా తీసుకున్నారో తెలపాలని అందుకోసమే కూల్చివేతలు చేయలేదని ఒక్క అక్రమ నిర్మాణం పై మూడు నెలలుగా పలు పత్రికలో కథనాలు వస్తున్న స్పందించకపోవడం వెనక లంచాలు కారణం కాదా అని ప్రశ్నిస్తున్నారు. ఐఏఎస్ స్థాయి అధికారి అయిన జోనల్ కమిషనర్ కూడా స్పందించకుంటే ఎలా.? అక్రమ నిర్మాణాలపై కథనాలు రాస్తే రౌడీలను గుండాలను బిల్డర్లను అధికారులు ప్రోత్సహించి జర్నలిస్టులపై దాడులకు వారే ఉసుగోల్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న అక్రమ అపార్ట్మెంట్లపై విజిలెన్స్ అధికారులు జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు వెంటనే పరిశీలించి చట్టపైనమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో నార్త్ జోన్ ఉన్నత అధికారుల, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అవినీతిపై ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.


ప్రజాప్రశ్న

పద్మారావు నగర్‌లో సవాల్ విసురుతున్న అక్రమ నిర్మాణాలు

జూలై 24 నాడు వచ్చిన కథనం

### రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులపై దాడి చేస్తా ఇలానే వ్యవహరిస్తారా.?

మార్పు కావాలి కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి అన్న నినాదానికి తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులు కూడా పూర్తిస్థాయిలో సహకరించారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎంతో మంది జర్నలిస్టులపై దాడులు జరిగాయి, అక్రమ కేసులు పెట్టారు. అప్పుడు బీఆర్ఎస్ భజన చేసిన జర్నలిస్టు సంఘాలు ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం రావడంతో అదే జర్నలిస్టు సంఘాల నాయకులు రేవంత్ కు భజన చేస్తూ తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆ పార్టీలో ఉన్నప్పుడు తిట్టారు, అధికారంలోకి రాగానే పొగడ్తలు మొదలుపెట్టారు. అయితే జర్నలిస్టు సతీష్ పై జరిగిన దాడి పై పోలీసులు స్పందించకపోవడం రాజకీయ నాయకులకు తలోగ్గినట్లు అందుకోసమే ఎఫ్ఐఆర్ కూడా చేయలేదన్నట్లు సమాచారం. ఇదే రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులపై దాడి జరిగితే పోలీసులు ఇలానే వ్యవహరించే వారా.? జర్నలిస్టులు రేవంత్ ప్రభుత్వంలో భాగస్వాములు కారా.?, రేవంత్ కుటుంబం కాదా.?, మరి ఎందుకు ఎఫ్ఐఆర్ చేయలేదో డీజీపీకి, సీఎం రేవంత్ రెడ్డికె తెలియాలి.



### పోలీసులపై రాజకీయ ఒత్తిడి.?

జర్నలిస్టు సతీష్ పై జరిగిన దాడిపై లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో దానిపై సీఐ కరుణాకర్ రెడ్డి స్పందించి వెంటనే ఎఫ్ఐఆర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సంఘటనపై జర్నలిస్టు నాయకులు ఏసీపీ జైపాల్ రెడ్డికి ఫోన్ ద్వారా విషయం తెలప డంతో ఏసీపీ సైతం ఇలాంటి దాడులను ఉపేక్షిం చమని ఎఫ్ఐఆర్ చేస్తామని తెలిపారు. అయితే ఏమైందో ఏమో రాజకీయ నాయకుల వత్తిడి మాములుగా లేదుగా దాడికి పాల్పడ్డ గుండా రవి అతని స్నేహితుని లాలాగూడ పోలీసులు స్టేషన్ కు పిలిపించారు. దాడి చేసిందే కాక దర్జాగా పోలీసు అధికారుల ముందే స్టేషన్లో గల్ల ఎగిరేసుకొని తిరిగారంటే ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే రేపు మర్డర్లు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు చేయడానికి కూడా వెనకాడబోరని ఇలా గుండాలను వెనుకేసుకు రావడం పోలీసు అధికారులకు ఎంత వరకు సమంజసమో కమీషనర్ కె తెలియాలి. దానితో పోలీసు అధికారులు కూడా సాయంత్రమైనా ఎఫ్ఐఆర్ చేయకపోవడం చూస్తుంటే వాళ్లపై కూడా ఎంత రాజకీయ వత్తిడి వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం మారిన బీఆర్ఎస్ గుండాల దాడులు ఆగడం లేదు. వాళ్ళ రాజకీయ వత్తిడి అధికారులపై తగ్గడం లేదు. మరి ఇంత జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.


ప్రజాప్రశ్న

జోనల్ కమిషనర్ కనుసైగల్లో అక్రమ నిర్మాణాలా..?

సెప్టెంబర్ 19 నాడు వచ్చిన కథనం

# ఆర్ఆర్ఆర్ నిర్మాణంపై సర్కారు కీలక నిర్ణయం

## - ఆ భూముల్లో రైతులకూ వాటాలు - ఇరువైపులా ఐటీ కంపెనీలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్ఆర్ఆర్ నిర్మాణంపై ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో రోడ్లు, భవనాలు, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖతో పాటు మరికొన్ని శాఖల అధికారులతో ఈ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా దక్షిణ భాగంలోని రీజినల్ రింగు రోడ్డును ఔటర్ రింగు రోడ్డు మాదిరిగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం, హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్, బిల్డ్- ఆపరేట్- టోల్ పద్ధతుల్లో ఏది అమలు చేయాలన్న విషయంపై ఈ ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేయనుంది. మరోవైపు రీజినల్ రింగు రోడ్డుకు ఇరువైపులా భూములను సమీకరించి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఐటీ, పారిశ్రామిక హబ్‌లను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తోంది. రహదారి అలైన్‌మెంట్‌తో పాటు రోడ్డు నిర్మాణం కోసం భూముల గుర్తింపు, పరిహారం అందజేత లాంటి పలు అంశాలపై ఈ ఉన్నతస్థాయి కమిటీ లోతుగా అధ్యయనం చేయనుంది. అనంతరం రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పూర్తి రిపోర్టును సర్కార్‌కు అందించనుంది. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న ఫ్యూచర్ సిటీతో పాటు ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు, బెంగళూరు హైవేలన్నీ అధిక భాగం ఈ మార్గంలోనే ఉండడంతో అలైన్‌మెంట్ ఖరారుపై చాలా జాగ్రత్తగా వ్యవహరించనున్నారు.

నిజానికి 2017లో ఆర్ఆర్ఆర్ మంజూరైనప్పుడు ఉత్తర, దక్షిణ భాగాలుగా కేంద్ర ప్రభుత్వం ఖరారు చేయగా ఇందులో మొదటగా ఉత్తర భాగం నిర్మాణానికి ఆమోదం తెలిపింది. అయితే రోడ్డు మంజూరైన తర్వాత ఏడేళ్లు గడుస్తున్నా రకరకాల కారణాల వల్ల ఇప్పటికీ నిర్మాణం జరగలేదు. కేంద్రం ఆశించిన సమయానికి ఉత్తర భాగాన్ని నిర్మించలేని కారణంగా మిగిలిన దక్షిణ భాగాన్ని రాష్ట్ర సర్కారు పరిధిలోనే నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని కేబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. రహదారిని ఎవరు నిర్మించినా సరే రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ ఆర్ఆర్ఆర్ కోసం ఏళ్ల తరబడి రైతులు సాగు చేసుకుంటున్న స్థలాలు కాకుండా వ్యవసాయేతర, అటవీయేతర భూములుంటే ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉంటాయని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే మొత్తం 194 కిలోమీటర్ల పరిధిలో ఆర్ఆర్ఆర్ ఉండగా దీని నిర్మాణానికి దాదాపు 2 వేల హెక్టార్ల భూమి అవసరముంది. కాగా భూ పరిహారం కింద 6500 కోట్ల రూపాయల వరకు చెల్లింపులు చేయాల్సి ఉండగా మొత్తం రోడ్డు నిర్మాణానికి 16 వేల కోట్లకు పైగా నిధులు కావాలని అధికారుల ప్రాథమిక అంచనాల్లో తేలినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉంటే ఈ ఆర్ఆర్ఆర్‌కు ఇరువైపులా రెస్టారెంట్లు, బ్యాంకెంట్ హాళ్లు, స్టార్ హోటళ్లు నిర్మించాలని కేంద్రం ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. అంతే కాకుండా



రోడ్డుకు ఇరువైపులా అభివృద్ధి కోసం సేకరించిన భూముల్లో రైతులకు కొంత వాటాను అందించాలని కూడా కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. అయితే జాతీయ రహదారుల నిబంధనల్లో మార్పుల నేపథ్యంలో భూ సేకరణకు ముందుగానే పరిహారానికి సంబంధించిన నిధులను రాష్ట్ర సర్కారు కేంద్రానికి డిపాజిట్ చేయాల్సి ఉటుంది. ఈ క్రమంలోనే అసలు దక్షిణ భాగాన్ని సొంతంగా నిర్మిస్తే ఎలా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించనుంది.

# స్టేషన్ ఘన్ పూర్ లో
# కడియం శ్రీహరికి బుద్ధి చెప్పడం ఖాయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం పైన మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరిపైన అనర్హతవేటు ఖాయమని, త్వరలోనే స్టేషన్ ఘనపూర్ కు ఉప ఎన్నికలు రానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తో కేటీఆర్ హైదరాబాదులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఉప ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపైన తాటికొండ రాజయ్య పలు సలహాలు, సూచనలు కేటీఆర్ తో పంచుకున్నారు. పార్టీని మోసం చేసి, ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి రాజకీయ స్వార్థంతో పార్టీ మారిన కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్ పూర్ లో ఓడించేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా రాజయ్య తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులన్నీ కడియం శ్రీహరికి బుద్ధి చెబుతాయన్నారు.

### - ప్రజా క్షేత్రంలో బుద్ధి చెబుతాం

ఇప్పటికే తాటికొండ రాజయ్యను స్టేషన్ ఘన్ పూర్ ఎన్నికల అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన నాయకత్వంలో మరోసారి స్టేషన్ ఘన్ పూర్లో గులాబీ జెండాను ఎగురవేస్తామని కేటీఆర్ అన్నారు. పార్టీని మరింతగా పటిష్టం చేయడానికి త్వరలోనే నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. పార్టీ శ్రేణులతో త్వరలోనే ఒక విస్తతస్థాయి సమావేశాన్ని స్టేషన్ ఘన్ పూర్లో నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న మండల పార్టీ నాయకులతో మాట్లాడి తేదీలను నిర్ణయించాలని రాజయ్య గారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అనేక అవకాశాలు ఇచ్చిన మూడు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించిన తర్వాత కూడా కేవలం రాజకీయ స్వార్థంతో పార్టీని వీడిన కడియం శ్రీహరికి బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాయని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు

### - హైకోర్టు కీలక తీర్పు

కాగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల కేసులో హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంపై నెల రోజుల్లోగా చర్యలు చేపట్టేందుకు విచారణ స్టేటస్ రిపోర్టును తమకు నివేదించాలని స్పీకర్ కార్యాలయాన్ని కోర్టు ఆదేశించింది. లేనిపక్షంలో సుమోటోగా కేసు దర్యాప్తు చేస్తామన్నారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, దానా నాగేందర్‌లపై బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది.

### - ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటాక బోడి మల్లన్న



కేటీఆర్ మాట్లాడుతూ ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటాక బోడి మల్లన్న మాదిరి కాంగ్రెస్ పాలన ఉందన్నారు. కాంగ్రెస్ నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. తాజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వార్తను కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రైతు భరోసా, రుణమాఫీపై ఎన్నికల్లో వేల హామీలు గుప్పించిన ముఖ్యమంత్రి ఇప్పుడు నేలచూపులు చూస్తున్నారని మండిపడ్డారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేకపోయారని, రుణమాఫీ విషయంలోనూ మోసం చేశారని కుండ బద్దలు కొట్టారు. ఢిల్లీలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలు తెలంగాణ రైతులను అయోమయానికి గురిచేస్తున్నాయి. వానాకాలంలో పెట్టుబడి సాయం ఉపసంహరించుకున్న కేటీఆర్ ఇప్పుడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేక చేతులెత్తేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 420 హామీల్లోని ప్రతి హామీని సీఎం నెరవేరుస్తున్నారని అన్నారు.

# సింగరేణి కార్మికులకు బోనస్
# ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

## - ఒక్కొక్కరికీ 1.90 లక్షల బోనస్- కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు శుభవార్త అందించింది. రూ.4,701 కోట్ల రూపాయల ప్రాపర్టీ ట్యాక్స్ లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారు' అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం.

### - ఏడాది సింగరేణి మొత్తం ఆదాయం రూ.4,701 కోట్లు

సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు ఇతర సంస్థలకు, ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. సింగరేణి కార్మికులు 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం చేకూర్చారు. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తం రూ.2,412 కోట్లు కాగా, ఇందులో నుంచి మూడో వంతు రూ.796 కోట్లను కార్మికులకు దసరా బోనస్‌గా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. సింగరేణిలో 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు. గతేడాది సింగరేణి కార్మిలకు అందిన బోనస్ రూ.1.70 లక్షలు కాగా, ఈ ఏడాది ఒకొక్కరికి బోనస్ కింద రూ.1.90 లక్షలు అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించారు. రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1%ఇ%800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1%ఇ%800 మెగావాట్ల సామర్థ్యంతో మరో కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తామని, సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణతో పాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. మని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

### - వరద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి భారీ సాయం

వరద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి ఉద్యోగులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. సింగరేణి కార్మికులు తమ ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లను తెలంగాణ సీఎ సహాయనిధికి విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సింగరేణి సీఎండీ బలరాం, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌లు సెప్టెంబర్ 19న కలిసి అందజేశారు. దాంతోపాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం రూ.2.50 లక్షలను వరద బాధితుల కోసం విరాళం అందించారని తెలిసిందే.

# ఇది తిరుపతిలో
# రొటీన్‌గా జరిగే ప్రక్రియ

- నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ అని ఖండించిన వైసీపీ అధినేత
- దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని వ్యాఖ్య
- ఒక ముఖ్యమంత్రి ఇలా అబద్ధాలు ఆడటం ధర్మామేనా అని విమర్శలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తిరుపతి లడ్డూ వివాదంపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు ఉపయోగించారంటూ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలపైనా ఆయన స్పందించారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం చంద్రబాబుది అంటూ జగన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి అబద్ధాలు చెప్పడం ధర్మమేనా అంటూ ప్రశ్నించారు. నెయ్యి నాణ్యత పరీక్ష విధానాలను ఎవరూ మార్చలేదన్న వైఎస్ జగన్ దశాబ్దాలుగా జరుగుతున్న ప్రక్రియనే తాము కొనసాగించినట్లు చెప్పారు. తిరుమలకు నెయ్యి సరఫరా కోసం ఆరు నెలలకు ఓసారి టెండర్లు పిలుస్తారన్న వైఎస్ జగన్ టెండర్ల ప్రక్రియ తర్వాత ఎల్1 కాంట్రాక్టర్‌కు నెయ్యి సరఫరాను కేటాయిస్తారని చెప్పారు. తిరుమలలో నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షలను ఎవరూ మార్చలేదన్న వైఎస్ జగన్ నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ ఎన్ఏబీఎల్ సర్టిఫికేట్ తేవాలన్నారు. ట్యాంకర్లలో వచ్చిన నెయ్యి శాంపిళ్లను తీసుకుని మూడుసార్లు పరీక్షిస్తారని చెప్పారు. మూడు టెస్టుల్లోనూ పాసైతేనే ఆ ట్యాంకర్‌ను టీటీడీ అనుమతిస్తుందని గుర్తుచేశారు. చంద్రబాబు చేస్తున్న తిరుపతి లడ్డూలో జంతువుల అవశేషాలు అనేది ఓ కట్టుకథగా వైఎస్ అభివర్ణించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవటం న్యాయమేనా అని ప్రశ్నించారు. జులై 12న ట్యాంకర్లలోని నెయ్యి శాంపిళ్లను పరీక్షల కోసం తీసుకున్నారన్న వైఎస్ జగన్ జులై 17న పరీక్షల కోసం ఎన్డీడీబీకి పంపారన్నారు. ఎన్‌డీడీబీ నుంచి జులై 23న రిపోర్టు వచ్చిందన్న వైఎస్ జగన్ అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడే ఉన్నారని గుర్తు చేశారు. అయితే రెండు నెలల కిందటే నివేదిక వస్తే ఇన్ని రోజులు ఏం చేశారని చంద్రబాబును ప్రశ్నించారు. టీడీపీ కూటమి వందరోజుల పాలన గురించి, సూపర్ సిక్స్ హామీల అమలు గురించి ప్రజలు ప్రశ్నిస్తారనే కారణంతోనే చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. తిరుమల లడ్డూ గురించి, శ్రీవారి ఆలయం గురించి ఒక సీఎం అబద్ధాలు చెప్పడం ధర్మమేనా అని ప్రశ్నించారు. అబద్ధాలను ప్రచారం చేయడం ద్వారా తిరుమల పవిత్రతను చంద్రబాబు దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఓ స్వతంత్ర సంస్థగా పేర్కొన్న వైఎస్ జగన్ అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోదన్నారు.

# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ

- హైడ్రాకు విస్తృత అధికారాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం
- సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చేదుకు నిర్ణయం
- మూడు యూనివర్సిటీలకు పేరు మార్పునకు కేబినెట్ ఆమోదం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రోజున సచివాలయంలో నిర్వహించిన మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించి అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలపై బుల్డోజర్లను ప్రయోగిస్తూ అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తోన్న హైడ్రాకు విస్తృత అధికారాలు ఇస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రాకు చట్టబద్ధత కల్పించే అంశంపై కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే హైడ్రా కోసం 169 మంది సిబ్బందిని కేటాయించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు వడ్లపై 500 రూపాయల బోనస్ ఇచ్చే అంశంపై కూడా చర్చించిన మంత్రి వర్గం సానుకూల నిర్ణయం తీసుకుంది. కాగా ఈ ఏడాది నుంచే రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇదిలా ఉంటే ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పలు వేదికలపై ప్రకటించినట్టుగా మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కోటీ మహిళా విశ్వవిద్యాలయం పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీగా, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇదే క్రమంలో ములుగు మెడికల్ కాలేజీకి 433 పోస్టుల మంజూరు చేయడంతో పాటు ఏటూరు నాగారంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ఇక తెలుగు యూనివర్సిటీకి మాజీ ఎమ్మెల్యే సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవటంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈమేరకు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.స్వాతంత్ర్యోద్యమంలో గోల్కొండ పత్రికతో ఉద్యమ స్ఫూర్తి, పోరాట జ్వాలలు రగిలించిన గొప్ప వ్యక్తి సురవరం ప్రతాప రెడ్డి అని చిన్నారెడ్డి కొనియాడారు. సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలతో అనేక పుస్తకాలు రచించారని, తన రచనలతో సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నారని తెలిపారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సురవరం వనపర్తి నుంచి తొలి ఎమ్మెల్యేగా 1952లో ఎన్నికయ్యారని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో పేరు ప్రఖ్యాతులు పొందిన సురవరం పేరు తెలుగు యూనివర్సిటీకి పెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు.

# కన్హాలో యువ సమ్మేళనం

## - ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి మాన్సుక్ మాండవీయ

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనం లో 3 రోజుల పాటు జరగనున్న యువ సమ్మేళనం ఈ రోజు ప్రారంభం అయ్యింది. ఈ సమ్మేళనానికి కన్హా శాంతివనం డైరెక్టర్ దాజి తో పాటు దేశ విదేశాల నుండి యువ క్రీడాకారులు హాజరయ్యారు.

ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర క్రీడలు, యువజన శాఖ మంత్రి మాన్సుక్ మాండవీయ మాట్లాడుతూ... ఇక్కడికి వచ్చిన యువ క్రీడాకారులు 3 రోజుల పాటు తమ జీవితం ఒక కొత్త అనుభూతిని పొందుతరన్నారు. మనం జీవితం లో ఉన్నంత శిఖరాలకు చేరుకోవాలంటే ముందు మనసు నిర్మలంగా ఉంచుకోవాలన్నారు. ధ్యానం ద్వారా మనసు, శరీరం నిర్మలంగా తయారవుతుందని, తద్వారా మనం చేరదాల్చిన గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చన్నారు. సక్సెస్ కు పెద్ద వారు చిన్న వారు అని ఉండదని జీవితం లో సక్సెస్ కావాలంటే ఎవరైనా కష్టపడటం వల్లే సాధ్యమన్నారు. జీవితంలో సఫలత చెందాలంటే గతం లో సఫలత చెందిన పెద్దలను ఫాలో అవ్వాలన్నారు. వారి జీవిత చరిత్రలను తెలుసుకోవలన్నారు. అనంతరం బ్యాట్మెంటన్ క్రీడా కారిణి పీవి సింధు జూమ్ ద్వారా తన సందేశాన్ని అందించారు.

# సమాచార హక్కు చట్టంతో
## కోట్లాది రూపాయల కొల్లగొట్టిన వసూల్ రాజా



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో నివసిస్తూ ఇనుముల సతీష్ అనే వ్యక్తి . సమాచార హక్కు చట్టాన్ని ఆసరాగా చేసుకుని కేసులు వేస్తూ ఫిర్యాదులు చేస్తూ కోట్లాది రూపాయలు కొల్లగొట్టినాడు, మంథని ఎస్ ఐ. డి. రమేష్ ఇచ్చిన సమాచారం ప్రకారం వాట్సప్ కాల్లో మాట్లాడుతూ బెదిరించి బ్లాక్ మెయిల్ చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ తన ఏజెంట్లను పంపించి నగదు రూపేనా డబ్బులు తీసుకుని ఏజెంట్లకు కమిషన్ ఇస్తూ హవాలా రూపంలో కోట్లాది రూపాయలు సంపాదించిన ఇనుముల సత్యనారాయణ. (సతీష్) శ్రీధర్ బాబు అనుచరునిగా చలామణి అవుతున్న మాఫియా బాగోతం బట్టబయలైంది. మంథనిలో పదుల సంఖ్యలో ఏజెంట్లను పెట్టుకొని ఎక్కడ ఏ రూపంలో తెలిసిన వాట్సాప్ లో మెసేజ్లు పెడుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఎలాంటి సాక్షాలు లేకుండా ఒక మామూలు వ్యక్తికి కోట్లాది రూపాయలు ఎలా వచ్చాయి అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. సతీష్ కు ఆస్తులు హైదరాబాదులో మూడు అపార్ట్మెంట్లు విలువైన కాలి స్థలాలు .మంథనిలో రెండు బిల్డింగులు .విలువైన కార్లు. ఎలా వచ్చినాయి అని మంథనిలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతుంది. మరి ఇలాంటి విలువైన ఆస్తులు ఏమి పని లేని సామాన్య వ్యక్తికి బడా బాబుల అండదండలు ఉన్నాయి అని ప్రజల అసహనాన్ని వెళ్లబుచ్చుతున్నారు. అని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. ఇంతే కాకుండా మంథనిలో ఇనుముల సతీష్ సామ్రాజ్యాన్ని విస్తరించి రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటానని ఈయన ఎన్నో ఆశలు పన్నినాడు కానీ ఆయన ఆశలు ఆగడాలు నిరాశలైనాయి. ఇకనుండి అయినా పోలీసు వ్యవస్థ స్పందించి ఇలాంటి కాలాంతకులను . కట్టడి చేయకపోతే ప్రజాస్వామ్యం కాంగ్రెస్ పార్టీ నడిరోడ్డు మీద అబాస్ ఫాల అవుతుంది. అని ప్రజలు రకరకాలుగా మంథనిలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతుంది. మరి వేచి చూడాలి ఏం జరుగుతుందో తస్మాత్ జాగ్రత్త.

## మంత్రికి పాలాభిషేకం చేసిన
# ముత్తారం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటింటికి ఫైబర్ కేబుల్ ఇంటర్నెట్ కల్పించే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో. మూడు గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది అందులో. అందులో. అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగింది దీనికి కృతజ్ఞతగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రాంత అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి. ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరీ సదానందం పాల్గొన్నారుమండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా. సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు. మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి. ముత్తారం మండల. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్. ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్. ముత్తారం మండల బీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి. తాజా మాజీ సర్పంచులు. తూటీ రజిత రఫీ. శ్రీనివాస్. సంపత్ రావు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కోలా విజయ్కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాంద్ పాషా.. లకం ప్రభాకర్. బియ్యాని శివకుమార్. బియ్యాని రాజబాబు మండల రవీందర్. గట్టు సదయ్య. ఆకోజ్ అశోక్. నాంసాని సదయ్య. తుమ్మల సదయ్య. జంగ సమ్మయ్య. బొనగాని రమేష్. తోడేటి శశి కుమార్. అణవేన తిరుపతి. గోస్కుల రమేష్. బర్ల రాజు. బందెల మల్లయ్య. రామ్ రాజయ్య. మారుపాక మధుకర్. కరుణాకర్. సతీష్. సల్పాల తిరుపతి. సందెల సదయ్య. మాదాసి రవి. మూగ సంపత్. చొప్పరి రోషాలు. రాజయ్య.తోట గట్టయ్య. ఉప్పు స్వామి. పునగుర్తి గట్టయ్య. నిమ్మతి పెద్ద రవి. పుప్పాల కమలాకర్. మల్యాల బాలు. పర్శ ఓదెలు.ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి. చీరాల వెంకటయ్య. రత్న కొమురయ్య. ఓరుగంటి ఇంద్రయ్య. బిక్కినేని ప్రభాకర్. రత్న రవీందర్.అడవి శ్రీరాంపూర్ గ్రామ యూత్ అధ్యక్షులు వీరగోని అంజి. లక్కం రాజు. సాద స్వామి. సంగం వంశీ. కంచం మల్లేష్. చొప్పరి గణేష్. ఎడ్ల రవి. అంబటి కుమార్.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇంత పెద్ద ఫైబర్ నెట్ అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసినందుకు. పలు అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ఇచ్చినందుకు మంత్రివర్యులకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు చెప్పడం జరిగింది.

# సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) యంత్రం ప్రారంభం

### - ఆవిష్కరించిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా లో జి జి హాస్పిటల్ లో ఈ (ఎస్ డి పి) మెషిన్‌ను ఏర్పాటు చేయడంతో, సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) పద్ధతిని ఉపయోగించి రోగి అవసరాన్ని బట్టి ఒకే దాత నుండి ప్లేట్‌లెట్లను సేకరించడం సులభంగా సాధ్యమవుతుందని సూపరింటెండెంట్ డా. ప్రతిమ రాజ్ తెలిపారు.ఈ యంత్రం ఖరీదు సుమారు 40 లక్షల వరకు ఉంటుందని, ఒక సారి చేయడానికి ఉపయోగించే పరికరాలు సుమారు 15 వేల వరకు అవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్లేట్‌లెట్స్ ఒక గంటలో రక్తం నుండి విడుదలవుతాయి. విశేషమేమిటంటే దాత 72 గంటల తర్వాత మళ్లీ ప్లేట్‌లెట్లను దానం చేయవచ్చు. ఈ పద్ధతిని ఉపయోగించే రోగిలో ప్లేట్‌లెట్ల సంఖ్య 50,000 నుండి 60,000 వరకు పెరుగుతుంది.(ఆర్ డి పి) టెక్నిక్‌లో, గ్రహీతకు బ్లడ్ బ్యాంక్ నుండి అతని,ఆమె మ్యాచింగ్ గ్రూప్ యొక్క ప్లేట్‌లెట్స్ ఇవ్వబడతాయి. కాని (ఎస్ డి పి) ద్వారా ఏదైనా బ్లడ్ గ్రూపు దాత నుండి రక్తం దానం చేయబడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఇమ్రాన్ అలీ పాథాలజీ, విభాగాధిపతి, చందు బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి ,ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని మండల ప్రజలు
# సద్వినియోగం చేసుకోవాలి

### - తహసీల్దార్ గఫార్ మియా



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి 2:30 వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ గపార్ మియా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు తమ యొక్క భూ సమస్యల పరిష్కారానికై సంబంధిత పత్రాలతో తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో అందజేస్తే తమ భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.ఇక నుండి జిల్లా కలెక్టరెట్ కు వెళ్లాల్సిన అవసరం లేదని తహసీల్దార్ తెలిపారు.

# అయోధ్య యువసేన ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కౌడిపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు అయోధ్య యువసేన గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు తదుపరి అయోధ్య యువజన సంఘ సభ్యులు అందరూ కోలాటాలు వేసి గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకున్నారు తదుపరి వివిధ వేషాలలో చిన్నారులు నుత్యాలతో చిందులివేసి ఆకర్షించారు అంగరంగ వైభవంగా నిర్వహించారు గణేశుడు నిమర్జనంలో భాగంగా గ్రామ ప్రజల సమక్షంలో అన్ని లడ్లు వేలం పాట నిర్వహించాగా లడ్డు యొక్క ధర 400000 పలుకక లడ్లు వేలం పాటలో పాల్గొన్న ప్రతి సభ్యులను అయోధ్య యువజన సంఘ సభ్యులందరూ వారిని వేదికపై పిలిచి వారిని శాల్వతో పూలమాలతో ఘనంగా సత్కరించి లడ్డును అందజేశారు వెంకటాపూర్ గ్రామంలో శోభయాత్ర అట్టహాసంగా కొనసాగింది వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించి గణేశుడికి గణేష్ మండలి సభ్యులు వీడ్కోలు పలికారు , వెళ్లి రా గణపయ్య



అంటూ సంబరాలు చేస్తూ సాగనింపారు, గణనాథుని నిమజ్జనం నేపథ్యంలో చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు చేశారు టాక్టర్ పై వినాయకుడిని ఊరేగించి బాణ సంచాలు కాల్చి, డప్పుల వాయిద్యాలతో గ్రామ పూర్వ విధుల్లో వినాయకుడిని ఊరేగించారు అనంతరం గ్రామ శివారులో చెరువులో గణేష్ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో అయోధ్య యువసేన సంఘ సభ్యులు గ్రామ ప్రజలు సభ్యులు మధుసూదన్ రెడ్డి , కలలి ప్రభాకర్ గౌడ్, కొత్తపల్లి శంకర్ గౌడ్, కొత్తపల్లి వంశి గౌడ్, ప్రవీణ్ గౌడ్, ముత్యాలు, గ్రామ యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి యూనిట్ల
# గ్రౌండింగ్కు పకడ్బందీ చర్యలు.

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.





**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపెల్లి జిల్లా పరిధిలోని స్వశక్తి మహిళా సంఘాల బ్యాంక్ లింకేజీ రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలిఎన్.పి.ఏ 1.5% లోపు ఉండే విధంగా చూసుకోవాలి ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై రివ్యూ నిర్వహించిన జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశు వులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదలగు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమార్, డిపిఎం, ఏపిఎం లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గొడవలకు దిగితే
# చట్ట ప్రకారం కఠిన చర్యలు

### - డి.ఎస్.పి రవికుమార్...



**కొలిమిగుండ్ల** కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయపల్లె, అంకిరెడ్డి పల్లె గ్రామాలలో ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ శుక్రవారం నాడు పర్యటించారు. అనంతరం రెండు గ్రామాలలో ఉన్న ఇరువర్గాల నాయకులను ఒకే చోట సమావేశపరిచి గ్రామాలలో ఉన్న నాయకులు వారి అనుచరులు కానీ ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని డి.ఎస్.పి రవికుమార్ అన్నారు. చిన్నచిన్న వివాదాలకు ఇరువర్గాల వారు ఘర్షణలకు దిగితే ఘర్షణలకు బాధపడ్డ వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాయకులు కార్యకర్తలను డిఎస్పి రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# దసరా సెలవులు విద్యార్థులకు గుడ్‌న్యూస్.



విద్యార్థులకు సెలవులు వచ్చాయంటే చాలు వారికి పండగే. ఎగిరి గంతేస్తుంటారు. ఈ సెప్టెంబర్ నెలలో విద్యార్థులు చాలా సెలవులు వచ్చాయి. ఇప్పుడు దసరా పండగ రాబోతోంది. దసరా పండగ సెలవులు రాబోతున్నాయని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే సెలవుల్లో కుటుంబం ఊళ్లకు వెళ్లి ఎంజాయ్ చేస్తుంటారు. అందుకే దసరా సెలవులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యాసంస్థలకు ఈ దసరా పండగకు 13 రోజుల పాటు సెలవులు రానున్నాయి. అక్టోబర్ 2వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. 15వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతితో సెలవులు మొదలు కానున్నాయి. ఆ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అక్టోబర్ 1వ తేదీ నుంచి సెలవులు ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. మళ్లీ అక్టోబర్ 15వ పునః ప్రారంభం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం కూడా అందినట్లు తెలుస్తోంది. సెలవులు రాగానే ఊర్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

# మావోయిస్టులకు గట్టి ఎదురు దెబ్బ

**భద్రాద్రి కొత్తగూడెం** జిల్లాలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పోలీసుల తనిఖీల్లో నలుగురు మావోయిస్టు దళ సభ్యులు పట్టుబడ్డారు. చర్ల మండలం చింతగుప్ప అటవీప్రాంతంలో సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ 141 సి బెటాలియన్ జవానులు సంయుక్తంగా సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న క్రమంలో వారికి మావోయిస్టు దళ సభ్యులు దొరికిపోయారు. పట్టుబడిన వారు ఛత్తీస్గఢ్ రాష్ట్రం పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని జెరిపల్లి గ్రామానికి చెందిన ఒకరు, కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిమ్మలగూడెంకు చెందిన ముగ్గురు మొత్తం నలుగురు దళ సభ్యులు అరెస్టు అయ్యారు.వారివద్ద నుంచి ఒక డిసిఎం, రెండు ట్రాక్టర్లు, రెండు మోటార్ బైక్ లు, రెండు పడవలు, రెండు కార్టెక్స్ వైర్ బండిళ్ళను స్వాధీనం చేసుకున్నారు.

## వంద రోజులలో ఎన్నో
# అద్భుతమైన విజయాలు..

### - తెలుగుదేశం ఇంచార్జ్ మాధవరం రాఘవేంద్ర రెడ్డి..




**మంత్రాలయం** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వంద రోజులు పూర్తి చేసిన సందర్భంగా వందరోజుల ఎన్నో అద్భుతమైన విజయాలను ఎన్నో హామీలను నెరవేర్చిన ఘనత ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి కొనియాడారు శుక్రవారం మండల పరిధిలోని చక్నిహళ్లి గ్రామంలో ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలతో 100 రోజులలో తెలుగుదేశం పార్టీ సాధించిన ఘనవిద్యాల గురించి చెప్పుకొచ్చారు.ప్రతిపక్ష హోదా లేని వైసిపి వంద రోజుల్లో వంద రకాలుగా కూటమి ప్రభుత్వం పై అబద్ధపు మరియు విష ప్రచారాలు చేసిందని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలన అద్భుతం అని మంత్రాలయం మండల నాయకులు అశోక్ రెడ్డి.ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం అని బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి,వరదల సమయంలో ప్రతిపక్ష పార్టీ లు కూడా వేలెత్తి చూపించకుండా పని చేసిన ఘనుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మంత్రాలయం మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య , రైతులకు ప్రజలకు కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన తీర్చడానికి మన ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి గారు ముందుగా ఉంటాడు అని -మాలపల్లి మాజీ సర్పంచ్ వెంకటేష్, 100రోజుల్లో ఎన్నో గొప్ప హామీలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం ఇంకో 25సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గం లోని చట్నీహళ్లి గ్రామంలో మంత్రాలయం టిడిపి ఇన్చార్జి శ్రీ ఎన్ రాఘవేంద్ర రెడ్డి మంచి ప్రభుత్వం ఆయన కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన 100 హామీలను ప్రజలకు తెలియజేస్తూ అలాగే 100 రోజుల్లో వైసిపి 100 రకాలుగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్న వైసీపీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చిన బుద్ధి రావడంలేదని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఇంటింటికి వెళ్లి అవ్వతాతలకు అక్క చెల్లెలకు, అన్నదమ్ములకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మణిమంజరి , మండల వ్యవసాయ అధికారి అధికారి గణేష్, సచివాలయం సిబ్బంది మరియు బిజెపి కులకర్ణి,జనసేన చిన్న మండల నాయకులు వరదరాజు, ×సీనియర్ నాయకులు మేకల మల్లేష్, చాపల నాగేష్, పెద్ద లక్ష్మయ్య, డీలర్స్ గోపాల్ మల్లేష్ ఏరేష్ నల్లన్న పరమేష్, పురుషోత్తం పరుశురాం వెంకటరామ్, హనుమంతు,మాలపల్లి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

**- ఎంపీడీవో రజనీకాంత్**

**- క్రీడలతో పాటు విద్యలో రాణించాలి:ఎంఈఓ శైలజా**







**ఓజిలి (ప్రశ్న న్యూస్)** విద్యార్థులు అటు చదువులో ఇటు క్రీడల్లో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందనివిద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని ఎంపీడీవో రజనీకాంత్ అన్నారు. శుక్రవారం ఓజిలి మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలను ఎంపీడీవో రజనీకాంత్ , ఎంఈఓ శైలజా,ఎంఈఓ 2.చంద్రశేఖర్, ఈవోపీఆర్డి మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల చేతుల మీదుగా క్రీడ పోటీలను ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగరేసి జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు.

**-ఎంపీడీవో రజనీకాంత్ మాట్లాడుతూ**

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో యాంత్రిక జీవనం వైపు పరిగెడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దైనందిన జీవితంలో క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడలతో మానసిక ఒత్తిడికి దూరం కావచ్చునని తెలిపారు.

**-ఎంఈఓ శైలజా, చంద్రశేఖర్ మాట్లాడుతూ**

విద్యార్థులు క్రీడ పోటీలో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. అటు విద్యల రాణిస్తూ ఇటు క్రీడల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు.

**-మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ హరిబాబు మాట్లాడుతూ**

విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడా రన్నించాలని మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ హరిబాబు అన్నారు. విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు , గ్రామ పేరు జాతీయ స్థాయిలో తీసుకువచ్చి తల్లితండ్రులు గర్వించేలా చేయాలి విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రీడా పోటీలు ప్రారంభం కావడంతో పాఠశాలల్లో సందడి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రజినీకాంత్, ఈఓపిఆర్డి మోహన్, ఎంఈఓ శైలజా, ఎంఈఓ 2. చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, విద్యా కమిటీ చైర్మన్ , వైస్ విద్య కమిటీ చైర్మన్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పరంధామయ్య, శరత్ కుమార్, చిన్న చెంచయ్య, మురుగేశ్వరి, శ్రీలక్ష్మి ,రవీంద్ర, కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు మనోజ్ కుమార్ రమేష్ బాబు జయ చంద్ర, మల్లికార్జున్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లు పేదలకు వరం

## తేదేపా సీనియర్ నాయకులు ఓజిలి వెంకటయ్య

**ఓజిలి (ప్రశ్న న్యూస్)** అన్నా క్యాంటీన్లు ఏర్పాటు పేదలకు ఒక వరమని, ధరలు పెరిగినా సీఎం చంద్రబాబునాయుడు రూ.5కే మళ్లీ ప్రారంభించారని తేదేపా సీనియర్ నాయకులు ఓజిలి వెంకటయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుబట్టి రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికి అభివృద్ధిపై ముందుకెళ్లడం సంతోషకరమన్నారు. వంద రోజుల పాలనలో అభివృద్ధి సీఎం నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సులూరుపేట నియోజకవర్గ అభివృద్ధి మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవలసుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ తోని సాధ్యమని ఆయన అన్నారు. నేతలు ఎంత మంది ఉన్నా.జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని ఆయన ఒక అనితరసాధ్యుడని, అద్వితీయ దార్శనికుడని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని, రేపటి తరాల భవితను తీర్చిదిద్దే మహాశిల్పి అని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.ప్రజలు మెచ్చేలా సీఎం చంద్రబాబు



నాయుడు 100రోజులు ఉందని కొనియాడారు.

# జనం మెచ్చిన నేత

# మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

## -సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల మనిషి -గ్రామ కమిటీ అధ్యక్షులు మైలం జయ చంద్ర రెడ్డి

**ఓజిలి( ప్రశ్న న్యూస్ )** ప్రజా సేవకుడు, జనం మెచ్చిన నాయకుడు నిత్యం జనం గురించి ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి పరితపించే నాయకుడు, నమ్మిన ప్రజల కోసం పరిమితులు లేకుండా పని చేసే మంచి మనసున్న మహారాజు మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం అని ప్రజా సమస్యలతో పాటు నియోజకవర్గ అభివృద్ధి.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు అందించే విషయంలో మంచి పట్టు, అపార రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎంపీ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సారాధ్యంలో ఓజిలి మండల అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు మైలం జయచంద్ర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతలు ఎంత మంది ఉన్నా.జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదనిఆయన ఒక అనితరసాధ్యుడని, అద్వితీయ దార్శనికుడని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని, రేపటి తరాల భవితను తీర్చిదిద్దే మహాశిల్పి అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు.

నిరుపేదలు, నిర్భాగ్యులు, ఆకలితో అలమటించే వారికి అన్న క్యాంటీన్‌లు ఓ వరమని నిరుపేదల పాలిట అన్న క్యాంటీన ఓ వరమని, రూ.5కే కడుపునిండా అన్నం పెట్టే ఆలోచన చంద్రబాబు నాయుడుకు రావడం, దానిని రాష్ట్ర వ్యాప్తంగా ఆచరించడం అది టీడీపీకే సాధ్యమని ఆయన అన్నారు.గత వైసిపి ప్రభుత్వం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే దుర్మార్గంగా పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూసి వేశాడని ఆయన ఆవేదన వ్యక్తం.పేదల ఆకలి తీర్చేందుకు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్లకు మించి జగన్ మోహన్ రెడ్డి అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనవంతులు మాదిరిగా పేదవాడి కడుపు నింపేందుకు రుచి శుచిగా అన్ని వసతులతో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. తిరిగి మళ్లీ అన్న క్యాంటీన్ ప్రారంభించడం పేదలకు వరమని ప్రతి పేదవాడు సంతోషంగా ఆహారం తింటారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పేద ప్రజల అభ్యున్నతికే కృషి పడే వ్యక్తి ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు.

-పేదరికం లేని సమాజమే సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంపేదరికం లేని సమాజమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క సీఎం నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమనిసులూరుపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ తోని సాధ్యమని ఆయన అన్నారు. నేతలు ఎంత మంది ఉన్నా.జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని%ొ% ఆయన ఒక అనితరసాధ్యుడని, అద్వితీయ దార్శనికుడని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని, రేపటి తరాల భవితను తీర్చిదిద్దే మహాశిల్పి అని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు.తిరుపతి పార్లమెంట్ సభ్యులుగా, సూళ్లూరుపేట శాసన సభ్యులుగా, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా, ఎస్సీ అసెంబ్లీ కమిటీ చైర్మన్ గా నెలవల సుబ్రహ్మణ్యం వివిధ హోదాల్లో ప్రజారంజరంగా పరిపాలన సాగించారన్నారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పార్టీకి విధేయతతో పనిచేసే వారికి కొండంత అండగా నిలుస్తూ రాజకీయాలలో ముక్కుసూటితనంగా వ్యవహరిస్తూ వస్తున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం తెలుగుదేశంపార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూళ్లూరుపేట నియోజకవర్గ అసెంబ్లీ స్థానం నుండి ఎంతోమంది పోటీ చేసేందుకు ముందుకు వచ్చినా నెలవల సుబ్రమణ్యంవైపే మొగ్గు చూపించారని అన్నారు. యువతకు, అందులోను మహిళలకు ప్రాధాన్యత కల్పించాలన్న సంకల్పంలో భాగంగా ఆయన కుమార్తె డాక్టర్ నెలవల విజయశ్రీకి టిక్కెట్టు రేటాయించడం గొప్ప మెజార్టీతో విజయం సాధించడం జరిగిందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో నెలవల కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉండని ఆ గుర్తింపే నెలవలకు తెలుగుదేశంపార్టీలో మంచి ప్రాధాన్యత లభించేలా చేసిందన్నారు. తండ్రి ఆశయాలను పునికి పుచ్చుకుని సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధిలో ఆహోరాత్రులు శ్రమిస్తున్న కుమార్తె ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, యువతకు ఆదర్శంగా నిలుస్తూ సేవా కార్యక్రమాల ద్వారా అందరిచేత శభాష్ అనిపించుకుంటున్న కుమారుడు టీడీపీ యువజన నాయకులు నెలవల రాజేష్లు ప్రజా సేవలో ఎవరికి వారుగా తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ వస్తున్నారన్నారు. మండల అభివృద్ధి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం మండలాన్ని తీర్చిదిద్దుతారని ఆయన తెలియజేశారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని



అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు.

నిరుపేదలు, నిర్భాగ్యులు, ఆకలితో అలమటించే వారికి అన్న క్యాంటీన్‌లు ఓ వరమని నిరుపేదల పాలిట అన్న క్యాంటీన ఓ వరమని, రూ.5కే కడుపునిండా అన్నం పెట్టే ఆలోచన చంద్రబాబు నాయుడుకు రావడం, దానిని రాష్ట్ర వ్యాప్తంగా ఆచరించడం అది టీడీపీకే సాధ్యమని ఆయన అన్నారు.

ఈ ఏడాది జూన్ 12న సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు నేటితో 100 రోజుల పాలన పూర్తిచేసుకుంటున్నారు. ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా, ఏపీకి పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా ఆయన గట్టి ప్రయత్నమే చేశారు. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పు భారం ఉన్నా, ప్రజల అవసరాలు తీర్చే విషయంలో ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. వంద రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి తనకున్న పరిపాలనా అనుభవం ఏ పాటిదో చాటారు అని ఆయన కొనియాడారు.

# శ్రీకాళహస్తిలో అన్న క్యాంటీన్లు ప్రారంభం

**- రూ.15కే మూడు పూట్ల భోజనం**

**- ప్రభుత్వంపై రూ.75 భారం - ఎమ్మెల్యే బొజ్జల**

**శ్రీకాళహస్తి** శ్రీకాళహస్తిలో అన్న క్యాంటీన్లను శుక్రవారం పున:ప్రారంభించారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగింది. నాణ్యతతో కూడిన భోజనాన్ని పేదల కడుపు నింపేందుకు గాను రూ. 5 కే అందించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే తెలిపారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనానికయ్యే రోజు ఖర్చు రూ.90 కాగా పేదలు మూడు పూట్లకు కలిపి రూ.15 చెల్లిస్తే సరిపోతుందన్నారు. తక్కిన మొత్తాన్ని కూటమి ప్రభుత్వం రాయితీ కింద భరిస్తోందన్నారు. ఎన్నికల హామిల్లో భాగంగా అన్న క్యాంటీన్లకు తిరిగి ప్రాణం పోసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్ వంటి ఐటమ్స్ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఇస్తున్నారని తెలిపారు.మధ్యాహ్నం, రాత్రి భోజనంలో అన్నం, కూర, పచ్చడి, సాంబారు, పెరుగు ఇస్తారని చెప్పారు. ఉదయం 7.30 గంటల నుంచి 10 గంటల వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తారనీ, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 3 గంటల వరకు, రాత్రి 7.30 గంటల నుంచి 9.00 గంటల వరకు భోజనం పెడతారని తెలియజేశారు.

# స్వచ్ఛమైన గాలి పీల్చుకునేందుకు

# ప్రతి ఒక్కరూ మొక్కను నాటి సంరక్షించాలి



**రుద్రవరం :** స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఒక మొక్కను నాటి ఆ మొక్కను సంరక్షించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రుద్రవరం మండల ప్రత్యేక అధికారి నాగరాజు తెలిపారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా నంద్యాల అటవీశాఖ డిఎఫ్ఓ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు సూచనల మేరకు నరసాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో స్వచ్ఛత అలాగే పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలను అటవీ శాఖ సిబ్బంది శుక్రవారం చేపట్టారు ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవపై ప్రతిజ్ఞ చేశారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎక్కడ ప్లాస్టిక్ వస్తువులు వాడ రాదని 100% ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని సాధించాలని ప్రతి ఒక్కరూ గ్రామంలోని వీధులను పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అటవీశాఖ అధికారులు సిబ్బంది ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతకుమారి, సెక్షన్ అధికారులు శ్రీనివాసరెడ్డి, రాణెమ్మ, మక్తర్ బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెలా మహిళల ఖాతాలో రూ.1,500

త్వరలో ప్రతినెలా మహిళల ఖాతాలో రూ.1,500ఏపీలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గుడ్ న్యూస్ అందించనుంది. ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధం అవుతోంది. దీని ద్వారా 18-59 ఏళ్ల మహిళల ఖాతాలో ప్రతి నెలా రూ.1,500 చొప్పున జమ చేయనుంది. ఈ పథకానికి సంబంధించి మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీకి రూ.10 లక్షల వరకు రుణాలు ఇవ్వడంపైనా విధివిధానాలు ఖరారు చేయాలన్నారు.

# విజయవంతంగా సాగుతున్న సీపీఎం రక్షణయాత్ర

**పరవాడ** అనకాపల్లి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అధ్వర్యంలో ఫార్మా, సెజ్ కార్మికుల భద్రత కొరకై ఈనెల 16 తేదీ న పాయకరావుపేటలో ప్రారంభమైన రక్షణయాత్ర గురువారం సాయంత్రం 7 గంటల పరవాడ మండలం తానం చేరుకుంది. రాత్రికి తాడి గ్రామంలో సమావేశం జరిగింది. శుక్రవారం ఉదయం లంకెలపాలెం జంక్షన్ లో కార్మికులతో జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బి ప్రభావతి మాట్లాడుతూ ఫార్మా, సెజ్ కార్మికులకు ప్రభుత్వం చొరవ తీసుకుని కంపెనీలు ఉన్న ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలు,స్పెషల్ బర్న్ వార్డ్ లు ఏర్పాటు చేయాలని ఇవి లేకపోవడం వలన ప్రమాదాలకు గురైన కార్మికులను అనకాపల్లి, విశాఖపట్నంలకు తరలించే లోపు కార్మికులు చనిపోతున్నారన్నారు. ఈ సెజ్ లు వచ్చినప్పుడు స్థానికులకు 75% ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని వాటిని ఇంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయలేదని ఇప్పటికైనా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిచాలని చెప్పారు. పరిశ్రమలో భద్రత, కార్మికుల రక్షణకై సిపిఎం నిర్వహిస్తున్న బైక్ యాత్రకు కార్మికుల నుంచి, ప్రజలు నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులకు సభ్యులు జి,కోటేశ్వరరావు,సిఐటియు జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు,ఆర్ శంకర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, వివి రమణ,పి మాణిక్యం, వివి శ్రీనివాసరావు, డి దేముడు, కర్ణం వెంకట్రావు, కే సోమినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం

**చాగలమర్రి** పట్టణం లోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలనందు పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా ఎం ఎల్ హెచ్ పి ఎన్ . సమత గారు విద్యార్థులకు పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి నేటి ఆధునిక జీవన విధానంలో నాణ్యమైన పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఇంటి వద్ద సమతుల్య ఆహారం అందించడంపై తల్లి తండ్రులు తగిన శ్రద్ధ వహించాలని కోరారు. పేదరికం కారణంగా సమతుల్యమైన ఆహారం ప్రజలకు అందుబాటులో లేదని, వీరికి పోషకాలపై అవగాహన ఉండడం లేదని పేర్కొన్నారు. పాఠశాలలోని సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు నాయబ్ రసూల్ మాట్లాడుతూ "పోషకాహారం కారాదు పరిహాసం", పోషకాలతో కూడిన భోజనం చేసినపుడే విద్యార్థులు ఆరోగ్యంగా పెరుగుతారు, రక్త హీనత లేకుండా, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అన్నారు. విద్యార్థులతో యోగా గురించి, పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు బి . పెద్దక్క, అంగన్వాడీ వర్కర్స్ నాగలక్ష్మి, రజని, అనురాధ, పాఠశాల ప్రిన్సిపాల్ షబ్బీర్ అహమ్మద్, వైస్ ప్రిన్సిపాల్ గౌస్ లాజం ఉపాధ్యాయులు సతీష్ కుమార్, మహబూబ్ సాహెబ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వాటర్ ప్లాంట్‌ల నిర్వహణలో పరిశుభ్రతను పాటించాలి

**- అధికారులకు సిపిఐ నాయకులు వినతిపత్రం**



**నరసరావుపేట** పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే వాటర్ ప్లాంట్లలో పరిశుభ్రతను పాటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు సంబంధిత అధికారులకు వినతి పత్రం అందించారు. వాటర్ ప్లాంట్లలో వృధాగాపారే మురుగునీటి ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ను ప్లాంట్ చుట్టూ పరిశుభ్రత కోసం చల్లాలని, పైపు లీకేజీ తదితర మెయింటినెన్స్ సక్రమంగా జరగడం లేదు వారు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వరదలు కారణంగా డెంగీ, మలేరియా, ఫ్లూ జ్వరాలు అధికంగా ఉన్న కారణంగా గ్రామపంచాయతీలలో కూడా నీటి శుభ్రతను పాటించి ప్రజలను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, దాసరి వరహాలు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూల్లో పవిత్రమైన నెయ్యిని కల్తీ చేయడం అపచారం

**తిరుమల :** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై టీటీడీ మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు శుక్రవారం స్పందించారు. పవిత్రమైన ఆవు నెయ్యిని కల్తీ చేసి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వినియోగించడం అపచారమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు టీటీడీ ఛైర్మన్, ఈవో దృష్టికి తాను తీసుకెళ్లానని.. అయినా ఫలితం లేకపోయిందని మీడియా సమావేశంలో చెప్పారు. ఈ రెండు మూడు రోజుల్లో వస్తున్న వార్తలు చాలా బాధగా ఉందని.. శ్రీవారి భక్తులకు తీవ్ర మనోవేదన కలిగించాయని అన్నారు. 'నైవేద్యాలు, లడ్డూల్లో పవిత్రమైన నెయ్యిని కల్తీ చేయడం బాధ కలిగించింది. ప్రసాదాల నాణ్యతపై చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాను. కానీ నాది ఒంటరి పోరాటమే అయ్యింది. తోటి అర్చకులు ఎవరూ తమ వ్యక్తిగత కారణాల వల్ల ముందుకు రాలేదు. దీంతో గత ఐదేళ్లూ నిరభ్యంతరంగా ఈ మహాపాపం జరిగిపోయింది. నెయ్యి పరీక్షలకు సంబంధించి ల్యాబ్ రిపోర్టులు చూశాను. నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు అందులో బహిర్గతమైంది. పరిశుభ్రమైన ఆవు పాలతో తయారైన నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిసేందుకు వీలు లేదు.' అని రమణ దీక్షితులు పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రక్షాళన దిశగా ఎన్నో చర్యలు చేపట్టారని రమణ దీక్షితులు అన్నారు. 'కర్ణాటకలోని నందిని డెయిరీ నుంచి నాణ్యత ఉన్న నెయ్యిని వినియోగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇది శుభ పరిణామం. గతంలో లడ్డు తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి అంశంపై పూర్తి స్థాయి విచారణ జరగాలి. కల్తీ, స్వామి వారి కైంకర్యాలు గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తే గతంలో నాపై కేసులు పెట్టారు. నేను ఎన్ని ఇబ్బందులు పడినా నా స్వామి వారికి సమయానికి నైవేద్యం, కైంకర్యాలు జరిగితే చాలు. కైంకర్యాలు, ప్రసాదాల్లో లోపాలు జరిగాయి. ఈ కల్తీ జరగడం వల్ల మా చేతుల మీద జరగడం చాలా దురదృష్టకరం. ఆగమ శాస్త్రం, దిట్టం ప్రకారం ప్రసాదాలు చేయాలి. దిట్టం కన్న తక్కువ చేస్తే అది అపచారం. స్వామి వారికి నాణ్యత, రుచిగా నైవేద్యం పెడితే భక్తులను అనుగ్రహిస్తారు. సేంద్రీయ వ్యవసాయం బియ్యంతో నైవేద్యం పెట్టకూడదని గతంలోనే చెప్పాను. వందల సంవత్సరాలుగా వస్తోన్న ఆచారం మార్చవద్దని చెప్పాను. గతంలో అధికారులకు చిత్తశుద్ధి ఉంటే ఇలాంటి ఘటనలు జరిగి ఉండవు.' అని రమణ దీక్షితులు పేర్కొన్నారు. కాగా, తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందని సీఎం చంద్రబాబు తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై తీవ్ర రాజకీయ దుమారం రేగింది. దీనికి సంబంధించిన రిపోర్టులను తాజాగా టీడీపీ నేత ఆనం బయటపెట్టారు. జగన్ హయాంలో టీటీడీ లడ్డూల తయారీలో వాడే నెయ్యిలో.. పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె వంటివి కలగలిసి ఉండొచ్చనే అనుమానాన్ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కాఫ్ లిమిటెడ్ సంస్థ వ్యక్తం చేసినట్లు టీడీపీ తెలిపింది. నెయ్యి పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని.. అందులో పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు కలగలిసి ఉన్నట్లు ఆ పరీక్షల్లో వెల్లడైనట్లు పేర్కొంది. మరోవైపు, ఈ అంశంపై టీటీడీ విచారణకు ఆదేశించింది.

### సనాతన ధర్మ రక్షణ బోర్డు...

తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ అంశంపై ట్విట్టర్‌లో ఓ సంస్థ ఇచ్చిన ఫిర్యాదుకు ఆయన రిప్లై ఇచ్చారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని.. ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించడం అందరి మనోభావాలను దెబ్బతీసిందని.. వైసీపీ హయాంలో ఉన్న టీటీడీ బోర్డే దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఇలాంటివి దేవాలయాలు, వాటికి సంబంధించిన భూ సమస్యలు, ఇతర ధార్మిక పద్ధతులకు సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటుపై పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేవాలయాలకు సంబంధించిన పలు అంశాలు, ధార్మిక పద్ధతులు, అన్ని సమస్యలు పరిశీలించేందుకు జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు. దీనిపై అన్ని వర్గాల వారితో జాతీయ స్థాయిలో చర్చ జరగాలని.. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా మనమంతా కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు. కూటమి 100 రోజుల పాలన సందర్భంగా ఏర్పాటు చేసిన నేతల సమావేశంలో సీఎం చంద్రబాబు వైసీపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని.. లడ్డూ తయారీ కోసం వాడే నెయ్యిలో యానిమల్ ఫ్యాట్ కలిపిందంటూ ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. సీఎం వ్యాఖ్యలపై వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి.. దీనిపై దేవుని సన్నిధిలో ప్రమాణం చేద్దామంటూ సవాల్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ నేత ఆనం దీనికి సంబంధించిన రిపోర్డులను బయటపెట్టారు. జగన్ హయాంలో టీటీడీ మహా ప్రసాదమైన లడ్డూల తయారీలో వినియోగించిన నెయ్యిలో.. పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె వంటివి కలగలిసి ఉండొచ్చనే అనుమానాన్ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కాఫ్ లిమిటెడ్ సంస్థ వ్యక్తం చేసినట్లు టీడీపీ తెలిపింది. నెయ్యి పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని.. అందులో పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు కలగలిసి ఉన్నట్లు ఆ పరీక్షల్లో వెల్లడైనట్లు పేర్కొంది. అయితే, ఇలా నివేదిక బహిర్గతం అయిన గంటల వ్యవధిలోనే టీటీడీ నలుగురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించింది. వారంలో ఈ కమిటీ తన నివేదికను బోర్డుకు సమర్పించనుంది.

### నమ్మలేని నిజమన్న రంగరాజన్

: తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న వార్తలపై చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్ స్పందించారు. ఇది భయంకరమైన, నమ్మలేని నిజమని.. దీనిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. టెండరింగ్ ప్రక్రియే తప్పు అని.. నిజానిజాలపై విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని.. లడ్డూ తయారీ కోసం వాడే నెయ్యిలో యానిమల్ ఫ్యాట్ కలిపిందంటూ సీఎం చంద్రబాబు తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలను టీడీపీ నేతలు బహిర్గతం చేశారు. జగన్ హయాంలో టీటీడీ మహా ప్రసాదమైన లడ్డూల తయారీలో వినియోగించిన నెయ్యిలో.. పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె వంటివి కలగలిసి ఉండొచ్చనే అనుమానాన్ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కాఫ్ లిమిటెడ్ సంస్థ వ్యక్తం చేసినట్లు టీడీపీ తెలిపింది. నెయ్యి పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని.. అందులో పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు కలగలిసి ఉన్నట్లు ఆ పరీక్షల్లో వెల్లడైనట్లు పేర్కొంది.

## అన్ని దానాలోకెల్ల నేత్రదానం గొప్పదనం

**- సినీ నటుడు, బుల్లితెర నటుడు సాగర్**

**- నేత్రదాతకు ఘనంగా నివాళులు**




**కమాన్ పూర్** అన్ని దానాల్లోకెళ్ల నేత్రదానం మహా గొప్పదానమని మొగలిరేకులు సీరియల్ ఫేం ఆర్కే నాయుడు, సినీ హీరో ములుకుంట్ల సాగర్ అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని లక్ష్మీపురంకు చెందిన తాటికొండ రాజయ్య అనే వృద్ధుడు ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం లక్ష్మీపురంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత సంస్కరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేత్రదాత ఆత్మీయ బంధువు సినీనటుడు సాగర్ హాజరై, నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను, సదాశయ ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానంపై సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిధులు బూర్ల శ్రీనివాస్, సురేశ్, బోళ్ల చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేత్రదాత పెద్దకుమారుడు శంకర్ తన మరణానంతరం నేత్ర, అవయవాదానంతోపాటు దేహదానం చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొడుకులు, కోడండ్లు శంకర్-విజయలక్ష్మి, లక్ష్మయ్య-అరుణ, వెంకటేశ్వర్లు-శారద, శ్రీనివాస్-లావణ్య, నరసయ్య-ఉమా, రవీందర్-లత, రాజేంద్రప్రసాద్-సంధ్య, కూతురు అల్లుడు కొలిపాక శ్రీలేఖ-రాజేందర్ తోపాటు సదాశయ ఫౌండేషన్ సభ్యులు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్య మా రైతుల గోడు వినండి.....

**కమాన్ పూర్** మంత్రివర్య మా రోడ్డును చూడండి...వర్షాకాలంలో నడవలేకపోతున్నాం... రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాస్త దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ రోడ్డు పూర్తిగా బురద మయంగా మారుతుందని నడవలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే కమాన్ పూర్ మండలం శివారులోని రహమతుల్లా మోరి నుండి చౌట వాగు ద్వారా స్వర్ణ కుంట కు వెళ్లాలంటే రోడ్డు లేక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోతున్నారు.

గత రెండు సంవత్సరాల క్రితం ఈ రోడ్డుకు తాత్కాలిక రోడ్డు వేసి చౌటవాగుపై రోడ్డాం వేశారు. భారీ వరదల వల్ల రోడ్డు కాస్త తెగి పోయింది. అలాగే మట్టి రోడ్డు తాత్కాలికంగా వేశారు భారీ వర్షాలతో పూర్తిగా బురదమయంగా మారి వెళ్లలేని దుస్థితి నెలకొంది.. రైతులు నెత్తిపైనే క్వింటాలు వరకు ఎరువులు మోసపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ దారి గుండా సుమారు 500 ఎకరాల పంట పొలాలు ఉన్నాయి. రాజాపూర్ మరియు లంక కేసారం కల్వచర్ల గ్రామాల రైతులకు ఈ రోడ్డు. పూర్తయితే సౌకర్యంగా మారుతుందని రైతులు మంత్రి శ్రీధర్ బాబును కోరుచున్నారు. వెంటనే ఈ రోడ్డుకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించి రైతులను ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబును రాజాపూర్ లొంక కేసారం కల్వచర్ల శివారు రైతులు కోరుతున్నారు..

పొలాలకు వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తోంది. మాడిశెట్టి రవి. ... రైతు కిష్టం పల్లెతమ పంట పొలాలకు వెళ్లాలంటే సుమారు అర కిలోమీటర్ దూరంలో ఉన్న పొలం కు కల్వచర్ల లొంతకేసారం నుండి తిరిగి రావడంతో ఆలస్యం జరుగుతోందని అలాగే వర్షాకాలంలో బురదమయంగా మారి వెళ్లలేని పరిస్థితి నెలకొంది అని మాడిశెట్టి రవి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి వర్యా ఆదుకోండి మాకు దారి చూపండి..కార్వాకుల రాజయ్య రైతు రాజాపూర్.మాకు రహమతుల్లా మోరి నుండి వయా చౌట వాగు ద్వారా పూర్తిస్థాయిన రోడ్డు వేసి ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు గారు మొర ఆలకించండి రోడ్డు వేసి రైతులను ఆదుకోండి అని కార్వగల రాజయ్య కోరారు.

## బత్తుల శంకర్‌ను సన్మానించిన నరహరి



**కమాన్ పూర్** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ ను సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఘనంగా సన్మానించారు. బత్తుల శంకర్ ను, సన్మానించిన, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ ని సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ సన్మానించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన బత్తుల శంకర్ ని,మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ బసంత్ నగర్ ముద్దుబిడ్డ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ,తన స్వగృహమైన బసంత్ నగర్ లో,శాలువా కప్పి, పూల బొకే అందించి, ఘనంగా సన్మానించారు, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్న,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులను, సేవలను అభినందించారు, ఈ కార్యక్రమంలో గోదావరిఖని, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆర్, కిరణ్ రాజ్ కుమార్ పరికిపండ్ల,నరహరి ఐఏఎస్ సోదరులు, పరికిపండ్ల రాము , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య,, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్,కమిటీ సభ్యులు బొంకూరి మధు , ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు , డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్ , సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి దినేష్ , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, ఆలయ ఫౌండేషన్ సభ్యులు, కోరే శంకర్ , ఈర్ల శ్రీనివాస్ ఇంగ్లీష్ వెంకట్ కన్నం,తిరుపతి గణేష్ , నేరువట్ల, తిరుపతి గారు, తదితరులు పాల్గొనడం జరిగింది

## అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మార్కాపురం** కరువు ప్రాంతమైన పశ్చిమ ప్రాంతాలలో అన్న క్యాంటీన్లు తిరిగి పున ప్రారంభం అవ్వడం సంతోషంగా ఉందని ప్రకాశం జిల్లా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మీడియాతో ఎదుట సంతోషం వ్యక్తం చేశారు.

గురువారం మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల అన్న క్యాంటీన్ ను కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబుకు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అన్న క్యాంటీన్ ను మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, టీడీపీ, జనసేన, బిజెపి తదితర నాయకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్ ప్రారంబించిన కూటమి నేతలు

**ధర్మవరం** ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్న క్యాంటీన్లను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు.

- ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పేదల కడుపు కొట్టి పాపం మూటగట్టుకున్నారు. పేద వానికి 5 రూపాయలకే భోజనం పెట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు చెందుతుందని గుర్తుచేశారు.

## నీట్ కౌన్సెలింగ్ విద్యార్థులకు ఊరట

**హైదరాబాద్ :** నీట్ కౌన్సెలింగ్ లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. స్థానిక విషయమై హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు 'నీట్' కౌన్సెలింగ్ కి హాజరయ్యేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా మార్కులు ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సుప్రీంకోర్టుకు చెప్పింది. పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపారు. విచారణ సందర్భంగా ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. స్థానికతను నిర్ధారిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా మళ్ళీ కోర్టును ఆశ్రయించారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ వాదనలతో విద్యార్థుల తరపు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడు సంవత్సరాలు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికత దూరం చేయకూడదని విద్యార్థుల తరపు న్యాయవాది తెలిపారు. కేసు మెరిట్స్‌లోకి వెళ్లే సమయం ఇప్పుడు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పాలని సీజేఐ కోరారు. విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా ఈ ఒక్కసారికి మినహాయింపు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్ కి హారయ్యేందుకు అవకాశం కల్పిస్తూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో గత కొన్ని వారాలుగా కోర్టులో నానుతున్న స్థానకత వ్యవహారం కొలిక్కివచ్చినట్లైంది. కాగా తెలంగాణలో శాశ్వత నివాసం ఉంటున్న స్థానికులకు రాష్ట్ర వైద్య, దంత వైద్య కాలేజీల్లో అవకాశం కల్పించాల్సిందేనని తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 5న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిని సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం విచారించింది. వైద్య కళాశాలల్లో ప్రవేశాలు అంతకంత ఆలస్యం అవుతుండటంతో.. దీనిపై త్వరగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరింది. అందుకు సమ్మతి తెలిపిన సీజేఐ త్వరతి గతిన పిటిసన్‌ను విచారించి పరిష్కరించింది.

## హైకోర్టుకు చేరిన లడ్డూ వివాదం


**విజయవాడ:** తిరుమల లడ్డూ వివాదం నుంచి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది వైసీపీ. దీనిపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోంది. నిందితులకు కచ్చితంగా శిక్ష పడాల్సిందేనంటూ సామాన్యుల నుంచి మఠాది పీఠాలు సైతం డిమాండ్ చేస్తున్నాయి. లడ్డూపై జరుగుతున్న ప్రచారానికి న్యాయస్థానం ద్వారా అడ్డుకోవాలని ప్లాన్ చేసింది. తిరుమల లడ్డూ వ్యవహారంపై శుక్రవారం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది వైసీపీ. అత్యవసరంగా విచారణ జరపాలంటూ అడ్వకేట్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టు తలుపులు తట్టారు. తిరుమల లడ్డూపై నిజాలు నిగ్గు తేలేందుకు కమిటీ వేసి వాస్తవాలు నిగ్గు తేల్చాలని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను వచ్చే బుధవారం విచారణ చేపడతామని తెలిపింది. తిరుమల లడ్డూ వ్యవహారంలో సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై తక్షణమే విచారణ చేపట్టాలని పిటిషన్‌లో పేర్కొంది. తిరుమల ప్రసాదాల్లో జంతువులు కొవ్వు, చేపల నూనె కలిపారంటూ వ్యాఖ్యానించింది. దీనిపై హైకోర్టు ఏర్పాటు చేసిన కమిటీతో విచారణ చేపట్టాలని ప్రస్తావించింది. దీనిపై ప్రస్తుతం నిర్ణయం తీసుకోలేమని, వచ్చే బుధవారం విచారణ చేస్తామని తెలిపింది. లడ్డూ వ్యవహారంలో వైసీపీపై ఇంటా బయటా తీవ్ర దుమారం రేగుతోంది. నేతల కామెంట్స్, టీవీ డిబేట్లు ఆపాలన్నది అందులో ప్రధాన సారాంశం. ఈ వ్యవహారం న్యాయస్థానం పరిధిలోకి వెళ్తే ఎవరూ నోరు ఎత్తరన్నది ఆ పార్టీ ఆలోచన. పిటిషన్‌ను వచ్చేవారానికి వాయిదా పడింది. ఈలోగా టీటీడీ వేసిన కమిటీ విచారణ రాబోతున్నట్లు తెలుస్తోంది. విచారణకు ముందే చర్యలు చేపట్టాలని కూటమి సర్కార్ భావిస్తోంది. ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు అధికారులపైనా, లేక రాజకీయ నేతలపైనా అనేదానిపై ప్రభుత్వ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ప్రభుత్వం చెబితే తాము చేశామని అధికారుల్లోని ఓ వర్గం బలంగా చెబుతోంది. కమిషన్ల కోసమే శ్రీవారి లడ్డూ కల్తీతిరుమల లడ్డూ వివాదంపై ఏపీ మంత్రి సత్యకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల ఆలయ పవిత్రతను మాజీ సీఎం జగన్ తగ్గించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కమిషన్ల కోసమే శ్రీవారి లడ్డూ కల్తీకి పాల్పడ్డారని ఆరోపించారు. తిరుమల లడ్డూకు వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు వాడారని ల్యాబ్ రిపోర్టులో వెల్లడైందన్నారు. ఈ అవినీతి సొమ్ము జగన్ ఖాతాల్లోకి వెళ్లిందని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి నిందితులను జైలుకు పంపాలని సత్యకుమార్ డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రకు భంగం కలిగించేలా చేయడం క్షమించరాని నేరమన్నారు. గత పాలకులు టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా వాడుకున్నారని ఆరోపించారు. టీటీడీ నిధులను కూడా దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

## పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ఏం తేల్చింది? కమిషన్ విచారణ ఎంతవరకు వచ్చింది? ఇంకా విచారణ ఎన్నిరోజులు పట్టే అవకాశముంది? ప్రస్తుతం బహిరంగ విచారణ జరుగుతుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ మొదలుపెట్టింది. తొలిరోజు శుక్రవారం ఏడుగురు సీఈ స్థాయి ఇంజనీర్లు, రీసెర్చ్ ఇంజనీర్లు, అడ్మినిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మోడల్ స్టడీస్ కండక్ట్ చేశారా లేదా అని రీసెర్చ్ ఇంజనీర్లను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణానికి ముందు, మధ్య, ఆ తర్వాత మోడల్స్ చేపట్టినట్టు తెలిపారు. మోడల్ స్టడీస్ పూర్తి కాకముందు నిర్మాణం మొదలైనట్టు అంగీకరించారు. ప్రాజెక్టు డ్యామేజ్ వెనుక నీళ్లను స్టోరేజ్ చేయడమే కారణమని ప్రస్తావించారు. ముఖ్యంగా వరదలు వచ్చినప్పుడు గేట్లను ఎత్తకుండా ఫీల్డ్ అధికారులునిర్లక్ష్యం వహించడమే దీనికి కారణంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. మోడల్ స్టడీస్ తర్వాత పలు రకాల మార్పులు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు గుర్తు చేశారట. నీటిని స్టోరేజ్ చేయాలని ఎవరు ఆదేశాలు ఇచ్చారని గుచ్చిగుచ్చి ప్రశ్నించింది కమిషన్. నిబంధనల ప్రకారమే పని చేశామని ఇంజనీర్లు అన్నట్లు తెలుస్తోంది. 2016 నుంచి 2023 వరకు మోడల్ స్టడీస్ చేసినట్టు రీసెర్చ్ ఇంజనీర్లు తెలిపారట. కమిషన్ అడిగిన కొన్ని ప్రశ్నలకు అధికారులు తడబడినట్లు అంతర్గత సమాచారం. దానికి సంబంధించి కొన్ని డీటేల్స్ ముందు పెట్టినట్టు తెలుస్తోంది. కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ ఒకొక్కరిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. గత నెలలో 15 మందిని విచారించింది కమిషన్, అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిపై కమిషన్ విచారణ జరుపుతోంది.

## పంట పొలాల రైతులు జాగ్రత్తగా ఉండాలన్న అధికారులు

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు , ఎమ్మార్వో రేముడాల ధ్రువ కుమార్**





**సూర్యాపేట** మునగాల మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామ రెవెన్యూ శివారు, పోలేని గూడెం పరిధి వద్ద ఎస్కేప్ కాలువలో గత రెండు రోజుల క్రితం బరాకత్ గూడెం గ్రామానికి చెందిన రైతు తన పంట పొలం వద్ద మోటార్ ఆన్ చేసేందుకు వెళ్లగా అటువైపు కాలువ లో ముసలి కనిపించడంతో భయంతో ఈ సమాచారం గ్రామస్తులకు చేరవేశాడు. దానితో గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలాన్ని పరిశీలించారు .ముసలి సంచరించి ఉన్న కాలువ సమీపంలోని చుట్టూ ఉన్న పంట పొలాల రైతులు కాల్వలోకి దిగేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు .ఈ సందర్భంగా చిలుకూరి ఎమ్మార్వో రేముడాల ధ్రువ కుమార్ మాట్లాడుతూ, ఇట్టి సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు అందజేశామని వారు తెలిపారు. ఈరోజు శుక్రవారం సంఘటన స్థలాన్ని ఫారెస్ట్ అధికారులు పరిశీలించి చుట్టుపక్క రైతులను విషయం అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతమంతా పరిశీలించగా ముసలి కనిపించకపోవడంతో వారు రైతులను ఎలాంటి ఆందోళన పడవద్దు అని జాగ్రత్త పాటించాలని ముసలి కనిపించిన, కదలికలు కనిపించిన వెంటనే తమకు సమాచారం అందించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు ఎఫ్ బి ఓ శ్రీనివాస్, ఎఫ్ ఎస్ ఓ ఎం ఏ ఖదీర్ ,ఎఫ్ ఆర్ ఓ పి జ్యోతి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నటనకు ప్రాణం పోసిన అక్కినేని

అనుకున్నది సాధించాలనే ఆశ అందరిలోనూ ఉంటుంది. కానీ ఆశను ఆశయంగా మార్చుకుని, దాన్ని సఫలీకృతం చేసుకోవడానికి అహర్నిశలూ శ్రమించే వారు అరుదుగా కనిపిస్తుంటారు. అదేకోవలోకి వస్తారు అక్కినేని. అతి చిన్న వయసులోనే సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన నటుడిగా ఉన్నత స్థాయికి ఎదిగారు. ఎన్నో విలక్షణమైన పాత్రలకు ప్రాణం పోశారు. నటనపై ప్రాణం నిలిపేవారు. అందుకే ఆయన నటించిన పాత్రలు అజరామరం. ఆయన 100వ జయంతి ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాల విశేషాలు ఎన్నో...కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా వెంకటరాఘవపురంలో అనే మారుమూల పల్లెలో వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు తొమ్మిదో సంతానంగా జన్మించారు అక్కినేని. ఆడపిల్లలు లేని పున్నమ్మ నాగేశ్వరరావుని ఆడపిల్లగా అలంకరించి 'నా కూతురు' అంటూ ఆ ముద్దు తీర్చుకునేవారు. ఓ సారి స్కూల్ వార్షికోత్సవంలో 'హరిశ్చంద్ర' నాటకం వేస్తున్నారు. అందులో చంద్రమతి పాత్ర వేసే కుర్రాడు హఠాత్తుగా హాండ్ ఇవ్వడంతో ఆ పాత్ర ఎవరితో వేయించాలా అని ఆలోచిస్తున్న వారికి అక్కినేని గురించి తెలిసింది. ఆయన సరేననడంతో అతి చిన్నవయసులోనే చంద్రమతి పాత్రతో తొలిసారిగా రంగస్థల ప్రవేశం చేసే అవకాశం ఆయనకి లభించింది. ఆ వేషంతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆ ప్రశంసలు అక్కినేని అన్నయ్య రామబ్రహ్మంలో కొత్త ఆలోచనలు రేకెత్తించాయి. చదివించడం కన్నా నాటకాల్లో చేరిస్తే రాణిస్తాడన్న అంచనాకు వచ్చి ఆ విషయం తల్లితో చెప్పారు రామబ్రహ్మం. ఆమెకి కూడా అదే మేలనిపించింది. ఐదేళ్ల వయసులో తండ్రి పోవడం, అన్నదమ్ములు వేరుపడటం వంటి పరిణామాల నేపథ్యంలో అక్కినేనికి అండగా నిలిచారు రామబ్రహ్మం. చదువుకోవాలంటే డబ్బు కావాలి. ఆ డబ్బు లేకపోవడంతో నాటకాల్లోకి వెళ్లక తప్పలేదు అక్కినేనికి. అందుకే చదువుకోవాలన్న అభిలాషని అణుచుకుని అభినయ కళకు తనని తాను పూర్తిగా అర్పించుకున్నాడు బాల అక్కినేని. అయితే ఒక విద్యార్థి చదువు విషయంలో ఎంతటి శ్రద్ధాసక్తులు కనబరుస్తాడో, అక్కినేని అభినయ అభ్యాసంలో కూడా అంతే శ్రద్ధ, క్రమశిక్షణ కనబరిచే వారు. అన్న రామబ్రహ్మం కేవలం నాటకాల్లోనే కాకుండా సినిమా ఛాన్సుల కోసం కూడా ప్రయత్నం చేయడంతో 1941లో పి.పుల్లయ్య దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'ధర్మపత్ని' చిత్రంలో బాలనటునిగా నటించారు అక్కినేని. కుర్రాడు హుషారుగా, చలకీగా కనిపించడంతో ఆ సినిమాలో ఆయన మీద రెండు క్లోజప్ షాట్స్ కూడా తీశారు పుల్లయ్య. ఆ సినిమా విడుదలైన తరువాత మళ్లీ నాటకాలకే అంకితమయ్యారు అక్కినేని. 'హరిశ్చంద్ర'లో చంద్రమతిగా, మాతంగ కన్యగా, 'విప్రనారాయణ'లో దేవదేవిగా, 'జరాసంధ'లో సత్యభామగా, 'తులసీ జలంధర'లో తులసిగా నటించిన అక్కినేని పేరు నానాటికీ సమాజంలో మారుమోగేది. ఆడా.. ఆడు మామూలు తాగుబోతు కాదురోయ్. దేవదాసే'... 'ఏంట్రా.. దసరా బుల్లోడులా టిప్ టాప్‌గా తయారయ్యావ్. ఎక్కడి కెళు_న్నావేంటీ?'... ఈ తరహా మాటలు ఎన్నో ఏళ్ల నుంచి తరచూ మన ఇళ్లల్లో వింటూనే ఉంటాం. ఆ మాటల్లోని 'దేవదాసు', 'దసరా బుల్లోడు' ఎవరు? ఇంకెవరు మన అక్కినేని నాగేశ్వరరావు! తను సినిమాల్లో పోషించిన పాత్రలకు ఆయన సమకూర్చిపెట్టిన శాశ్వతత్వం అది!! పిరికితనంతో పార్వతిని పొందలేక భగ్న ప్రేమికుడిగా మారి, తాగుడికి బానిసై, తీవ్ర అనారోగ్యంతో చనిపోయే దేవదాసుగా అక్కినేని ప్రదర్శించిన అభినయం అనితర సాధ్యం. చిత్రమేమంటే 'దేవదాసు' పాత్ర అక్కినేనికి ఎంతటి ఘనకీర్తి తెచ్చిందో, ఆ పాత్ర అంతగా ఒక చెడు వ్యసనానికి ప్రతీకగా నిలిచిపోయింది. ఎవరైనా తాగుతున్నారని తెలిస్తే 'ఏరా దేవదాసు అవుదామనుకుంటున్నావా?' అనీ, ఎవరైనా వీర తాగుబోతు కనిపిస్తే 'ఏంట్రా, మరీ దేవదాసులా ఈ పని?' అనీ అనడం సర్వ సాధారణమై పోయింది. అక్కినేని ఆ పాత్ర పోషించి ఆరు దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ 'దేవదాసు' ఉపమానం నిలిచే ఉండటం ఆ పాత్ర గొప్పదనం! ఆ పాత్రను పోషించిన అక్కినేని గొప్పదనం!! చదువు పక్కకు వెళ్లినా









## దేవర ప్రత్యేక షోలకు అనుమతి

### – త్వరలోనే వెలువడనున్న ప్రకటన

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'దేవర'. జాన్వీకపూర్ కథానాయిక. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకురానున్న ఈ మూవీ 'దేవర: పార్ట్–1' సెప్టెంబరు 27న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ అభిమానులకు శుభవార్త చెప్పబోతోంది. 'దేవర' స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అగ్ర కథానాయకుల సినిమాల విడుదల సమయంలో ప్రీమియర్ షోలను ప్రదర్శిస్తుంటారు. అంతేకాదు, మొదటివారం టికెట్ ధరలపెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. 'దేవర' చిత్ర బృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కలిసి స్పెషల్ షోలు, టికెట్‌ధరల పెంపునకు అనుమతివ్వాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం జీవోను విడుదల చేయనున్నారు. తొలిరోజు అర్ధరాత్రి 1గంట షోకు అనుమతివ్వడంతో పాటు, రోజూ ఆరు ఆటలను 14 రోజుల పాటు ప్రదర్శించేందుకు కూడా ఓకే చెప్పారట. సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంపునకు అనుమతి కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.





## ఒటిటిలోకి వచ్చేసిన మారుతీనగర్ సుబ్రమణ్యం


రావు రమేశ్ ప్రధాన పాత్రలో రూపొందిన 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమా నెల రోజుల్లోపే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇంద్రజ , అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్, అన్నపూర్ణమ్మ, ప్రవీణ్, అజయ్ ఇతర పాత్రల్లో నటించగా లక్షణ్ కార్య దర్శకత్వం వహించాడు. ప్రముఖ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ భార్య తబిత ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించింది. ఆగస్టు 23న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అద్భుతమైన టాక్‌తో మంచి విజయం సాధించింది. కథ విషయానికి వస్తే.. మారుతీనగర్‌లో నివసించే ఓ నిరుద్యోగి సుబ్రమణ్యం (రావు రమేష్). చాలా ప్రభుత్వాలకు ప్రయత్నించినా ఏది రాదు.

చివరకు టీచర్ జాబ్ వచ్చినప్పటికీ అది కాస్త కోర్టులో ఉండడంతో 25 సంవత్సరాలు ఏ పనీ లేకుండా భార్య కళారాణి (ఇంద్రజ) జీతం మీద ఆధార పడుతుంటాడు. అలాంటిది సడన్‌గా ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం అకౌంట్‌లో రూ.10 లక్షల డబ్బు జమ కావడంతో ఎగిరి గంతేస్తారు. తొందరలో తమ జల్సాల కోసం తండ్రీ కొడుకులిద్దరు ఆ డబ్బును ఖర్చు చేస్తారు. ఈ క్రమంలో అసలు విషయం తెలిసి ఏం చేశారు, ఇంతకీ ఆ డబ్బు ఎవరిది? వారి అకౌంట్‌లో ఎందుకు పడింది, అర్జున్, కాంచనల ప్రేమ విజయవంతం అయిందా ? సుబ్రమణ్యం ప్రభుత్వ ఉద్యోగం పరిస్థితి ఏమైందన్నదే కథ.

### అక్కినేని దంపతులది

## ఆదర్శ దాంపత్యం

### – ఒకరంటే ఒకరికి ప్రాణంగా సాగిన జీవితం



అక్కినేని, అర్ణపూర్ణ దంపతులది ఆదర్శ జీవితం. ఒకరంటే ఒకరికి ప్రాణం. జీవితాంతం అలానే గడిపిన ఆదర్శ దంపతులు వారు అని చెప్పవచ్చు . చలనచిత్ర పరిశ్రమ అంటే ఒక మాయా ప్రపంచం. అందుకే సినిమా వాళ్లకు పెళ్లి సంబంధాలంటే భయపడేవాళ్లు ఎక్కువే. అయినప్పటికీ 'బాలరాజు'గా అప్పటికే ప్రేక్షకుల హృదయాల్ని కొల్లగొట్టిన అక్కినేని నాగేశ్వరరావునే పెళ్లాడతానని భీష్మించిన అన్నపూర్ణ మరీ పెళ్లాడింది . 1949 ఫిబ్రవరిలో ఆమెను పెళ్లాడింది మొదలు 2011 డిసెంబర్‌లో ఆమె మరణించేంత వరకూ తన హృదయంలో ఆమెను దాచుకున్నారు అక్కినేని. దాదాపు డెబ్బై మంది నాయికల సరసన ఆయన నటించారు. వాళ్లలో కొంతమందితో సంబంధాలు అంటగట్టి అన్నపూర్ణ మనసులో ఆయనపై విష బీజాలు నటడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఎంతటి అగ్ర నటుడైనా ఆయన బాధ్యత కలిగిన గృహస్థుడు. ప్రేమానురాగాలు పంచే ఆదర్శవంతుడైన భర్త. షూటింగ్ నుంచి వచ్చాక సాధారణ గృహస్థుగా మారిపోయే ఆయన అన్నపూర్ణతో ఎన్నో విషయాలు చర్చించేవారు.

ఆమె చెప్పే విషయాలను శ్రద్ధగా ఆలకించేవారు. మేం ఒకరి అభిరుచుల్ని మరొకరం గౌరవించుకుంటాం. ఆత్మీయులుగా, స్నేహితులుగా కలిసిపోతాం అని ఒక సందర్భంలో అన్నపూర్ణ చెప్పారు. ఆమె కోసం, పిల్లల కోసం, వారితో ఆనందంగా గడపడం కోసం విధిగా ఏడాదికి ఒక నెల రోజులు పూర్తిగా కేటాయించేవారు అక్కినేని. ఆమె పేరిట అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి అక్కడ షూటింగ్‌లు చేసుకోవడానికి ఫ్లోర్‌లు నిర్మించడమే కాకుండా, డబ్బింగ్, రికార్డింగ్ థియేటర్లనూ నెలకొల్పారు. అదే పేరుతో బేనర్‌ను ఏర్పాటుచేసి ఎన్నో చిత్రాలు నిర్మించారు అక్కినేని. వృద్ధాప్యం కారణంగా అన్నపూర్ణ ఆరోగ్యం దెబ్బతిన్నాక నాగేశ్వరరావు సినిమాలు తగ్గించుకున్నారు. అన్నపూర్ణతో గడిపేందుకు ఎక్కువ కాలం వెచ్చించేవారు. ఆమెను చూసుకోవడం కోసం ఆయన ఐదేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్నారు. ఏదైనా కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చినా ఒకట్రెండు గంటల కంటే ఎక్కువ సేపు వెచ్చించేవారు కాదు. ఒకవేళ ఎప్పుడైనా కాస్తంత ఎక్కువ సేపు బయట గడపాల్సి వస్తే ఇంటికి వెళ్లేదాకా ఆయన మనసు మనసులో ఉండేది కాదు. అందుకే ఒకసారి ఎంతో అరుదైన అదృష్టాన్ని వారి అర్ధాంగిగా పొందగలిగాను. మానసికంగా ఎంతో ఎదగగలిగాను. ఆదర్శ గృహస్థు ధర్మాల గురించి ఆయన్నుంచే ఎవరైనా నేర్చుకోవచ్చంటాను. ఎన్ని సార్లయినా చెబుతాను నాకు స్నేహితుడు, గురువు, దైవం అన్నీ ఆయనే అని సగర్వంగా చెప్పారు అన్నపూర్ణ. ఆవిడ పోయిన రెండేళ్లకే ఆమెను వెతుక్కుంటూ తనూ వెళ్లిపోయారు నాగేశ్వరరావు.

# హైదరాబాద్ అతలాకుతలం

- హైదరాబాద్ నగరవ్యాప్తంగా భారీ వర్షం
- ఒక్కసారిగా కురిసిన కుండపోతతో రోడ్లన్నీ జలమయం
- మరో మూడు రోజులు ఇదే పరిస్థితి ఉండే అవకాశం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో వరుణుడు మరోసారి ప్రతాపం చూపించాడు. గత కొన్నిరోజుల క్రితం ఎడతెరపిలేకుండా మూడు నాలుగు రోజుల పాటు విజృంభించిన వరుణుడు మధ్యలో కొంత గ్యాప్ ఇచ్చాడు. కాగా శుక్రవారం ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. మేఘం విరిగిపడిందా అన్నట్టుగా ఇన్నాళ్లు దాచుకున్న వర్షాన్ని మొత్తం ఒక్కసారిగా కుమ్మరించాడు. దీంతో నగర వ్యాప్తంగా ఉరుములు మెరుపులతో కూడిన భయంకరమైన వర్షం కురిసింది. భారీ వర్షానికి ఎప్పటిలాగానే రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో బండ్లు మునిగిపోయేలా నీళ్లు నిలిచిపోయాయి. నాలాలు ఒక్కసారిగా పొంగిపోయాయి. కూకట్ పల్లి, అమీర్ పేట, కృష్ణానగర్, ఎర్రగడ్డ, పంజాగుట్ట, ఖైరతాబాద్, నాంపల్లి, మెహిదీపట్నం, బాలానగర్, జీడిమెట్ల, హిమాయత్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, కోఠి, సరూర్ నగర్, ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, తార్నాక, నాగోల్, బోడుప్పల్, ఎల్బీనగర్, హయత్ నగర్, పెద్ద అంబర్ పేట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, బేగంపేట్, సికింద్రాబాద్.. తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో ప్రధాన కూడళ్లలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో రోడ్లపై ఉన్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి సమయం కావటంతో రోడ్లపై పెద్దగా వాహనాల రాకపోకలు లేకపోవటంతో పెద్దగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకపోవటం గమనార్హం. మరోవైపు కుమ్మరించిన వర్షంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. కుండపోత వర్షంతో బస్తీలు, లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు మళ్లీ జలమయం అయ్యాయి. ఆయా ప్రాంతాల్లోని స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి సమయంలో ఇలాంటి భారీ వర్షం కురియటంతో.. జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. భారీ వర్షాల దృష్ట్యా నగరవాసులు ఇండ్ల నుంచి బయటకు రావొద్దని, అత్యవసరమైతేనే రావాలని హెచ్చరించారు. పిడుగులు పడే అవకాశం కూడా ఉందని అధికారులు హెచ్చరించారు. వర్షం పూర్తిగా ఆగిపోయే వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. అయితే మరో మూడు రోజుల వరకు భారీ వర్షాలు ఉన్నట్టు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో భారీ వర్షాలు కురియనున్నట్టు అధికారులు అంచనా వేశారు. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ కూడా జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు.

# కాంగ్రెస్ తెలంగాణ రైతులను మోసం చేసింది

- తెలంగాణలో రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ పార్టీకి ద్వేషమనే దెయ్యం పూనుకుందని వ్యాఖ్య
- కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని మండిపాటు



**ముంబై (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని, ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత రైతులను పట్టించుకోవడం లేదని ప్రధాని మోదీ మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ అత్యంత అవినీతిమయ పార్టీ అన్నారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నారని ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ద్వేషమనే దెయ్యం పూనుకుందన్నారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే భావనే లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను సొంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారన్నారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఆ పార్టీ కుటుంబ సభ్యులే పెద్ద అవినీతిపరులు అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గణపతి పూజను కూడా ద్వేషిస్తోందన్నారు. గణపతి పూజకు వెళ్తే రాజకీయాలు ఆపాదించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో గణపతి బప్పాను జైల్లో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీస్ వ్యాన్‌లో పెట్టారని ధ్వజమెత్తారు. గణపతి బప్పాకు జరిగిన అన్యాయంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడటం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే అబద్దాలు అని, మహారాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులను నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వకూడదన్నారు.

# నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు

- ఏపీలో కొత్త పింఛన్లపై చంద్రబాబు కీలక ప్రకటన
- అక్టోబర్ నెలలో గ్రామసభల నిర్వహణ - గ్రామసభల ద్వారా అర్హుల ఎంపిక




**ప్రకాశం(ప్రశ్న న్యూస్)** ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందాలి, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలతో గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు యజ్ఞంలా పని చేస్తున్నామని, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసి చూపుతామని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధించారు.

## ప్రజలు బుద్ధి చెప్పడంతో ఇంట్లో కూర్చున్నారు

ప్రజలు బుద్ధి చెప్పడంతో ఓడిపోయి ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే అది చేయలేదు ఇది చేయలేదు అని మాట్లాడుతున్నారు. వారు 6 నెలలదాకా ఒక్కపనైనా చేశారా.? మూడు బోట్లను కృష్ణానదిలో వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్ ను ఢీ కొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయినే చంపి గుండె పోటు అని ప్రచారం చేశారు తర్వాత నారాసుర రక్త చరిత్ర అని నాపై రాశారు. నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు. ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. ఏ2 మాట్లాడుతున్నాడు నాకు అడ్మినిస్ట్రేషన్ గురించి తెలీదంట. నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు. ప్రతి ఇంటికీ విద్యుత్, నీటి కనెక్షన్ ఇస్తాం. దీపావళి రోజున ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

## ఇల్లులేని ప్రతి కుటుంబానికి సొంతిల్లు నిర్మాణం

ఈ గ్రామంలో 200 కుటుంబాలకు ఇళ్లు లేవు, వారందరికీ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. తద్వారా బలహీన వర్గాలు కూడా ఆర్థికంగా బలపడతాయి.గాడి తప్పిన పాలన గాడిన పెడుతున్నాం.

## ప్రభుత్వ ఆస్తులు, పరువును కాపాడుతున్నాం

విచ్చలవిడితనంతో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రభుత్వానికి కూడా పరువు, ఆస్తులు ఉంటాయి.
ల

వాటిని పోగొట్టుకోకూడదు. అందుకే ప్రభుత్వ ఆస్తులు, పరపతిని కాపాడుకుంటూ వస్తున్నాం. 7 ప్రధాన అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసి వాస్తవాలు మీ కళ్లముందు ఉంచాం. శాఖలపై సమీక్షలు చేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. కేంద్రం నుండి వచ్చిన నిధులు దారి మళ్లించారు. పంచాయతీలకు రూ.990 కోట్లు ఇవ్వలేదు వాటిని మేమొచ్చి ఇవ్వడంతో కేంద్రం నుండి రూ.12 వందల కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ వచ్చింది. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం తీసుకొచ్చింది. ఆ పథకాన్ని కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. చాలా రాష్ట్రాలు రాష్ట్రవాటా నిధులు ఖర్చు పెట్టి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ మన రాష్ట్రంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారు. అందుకే మళ్లీ సమీక్షలు చేసి రూ.500 కోట్లు రాష్ట్రం వాటా విడుదల చేసి పనులు ప్రారంభించాలని నిర్ణయించాం.

## అందుబాటులో ఉంటే ఉచితంగా ఇసుక తెచ్చుకోండి

మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. కూటమి ప్రభుత్వం రాకుండా ఉంటే మీ భూమి మీకు దక్కకుండా పోయేది. ఇక్కడే గుండ్లకమ్మ ఉంది.

మీకు అందుబాటులో ఉన్న చోటనుండి స్వేచ్ఛగా ఇసుక తీసుకెళ్లండి. మీకు ఎక్కడ కావాలంటే అక్కడి నుండి ఇసుక తీసుకెళ్లండి. కానీ అతిగా తవ్వకుండా భూగర్భ జలాలకు ఇబ్బంది లేకుండా తవ్వకాలు చేయాలని సూచిస్తున్నా. ఇసుక దొరకని ప్రాంతాల వారు 24 గంటల పాటు బుక్ చేసుకునే సదుపాయం కల్పించాం. కేంద్రం కూడా మంచి కార్యక్రమాలు చేస్తోంది వాటిని కూడా వినియోగించుకుందాం.

# జమిలి ఎన్నికలు జరిగితే..

## - రేవంత్ కు ఆరేళ్ల పాలన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జమిలి ఎన్నికలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలసి వచ్చేలా కనిపిస్తున్నాయి. ఆయన అధినాయకత్వం సహకరిస్తే ఆరేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనాసాగేలా అవకాశాలున్నాయి. అయితే జమిలి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నది మాత్రం ఇంకా తేలకపోయినా ఇప్పుడిప్పుడే జరిగే అవకాశం లేదన్నది న్యాయనిపుణుల అ0చనా. జమిలి ఎన్నికలు జరపాలంటే అనేక ప్రక్రియలను జరపాల్సి ఉంటుంది. జనగణన దేశ వ్యాప్తంగా పూర్తి చేయాల్సి ఉంటుంది. అసెంబ్లీతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నియోజకవర్గాల పునర్విభజన చేయాల్సి ఉంటుంది. దేశ వ్యాప్తంగా పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య కూడా పెరగనుంది దీంతో పాటు పార్లమెంటు ఉభయ సభల్లో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లులను ఆమోదించాల్సి ఉంటుంది. ఇది కొంత కష్టంతో కూడుకున్న పనే. ఎందుకంటే ఇండియా కూటమి ఇప్పుడు బలంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలను పదిహేను పార్టీలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో అనేక (బ్రేకులు జమిలి ఎన్నికలకు అడ్డం కానున్నాయి. అధికారానికి కాల పరిమితి ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఊరుకోవు. అవి న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశాలున్నాయి. అనేక రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంది. ప్రక్రియను పూర్తి చేయాలంటే ప్రస్తుతం అందుతున్న సమాచారం మేరకు 2029 నాటికి అన్ని సానుకూలిస్తే తప్ప జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు. 1951 నుంచి 1967 వరకూ దేశమంతా ఒకే సారి ఎన్నికలు జరిగేవి. తర్వాత ప్రభుత్వాలు కూలిపోవడంతో పాటు రాజీనామాలను చేయడం వంటి కారణాలు కూడా వేర్వేరు సమయాల్లో రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి. మధ్యంతర ఎన్నికలు భవిష్యత్లో రావన్న గ్యారంటీ లేదు. మనది ప్రజాస్వామ్య దేశం. కేజ్రీవాల్ ఇప్పటికే ముందస్తు ఎన్నికలకు సిద్దమయ్యారు. భవిష్యత్ లో ఇలాంటివి జరగవన్న గ్యారంటీ లేదు. దీనికి తోడు ఆరు రాజ్యాంగ సవరణలు చేయాలి. దేశంలో సగం రాష్ట్రాలు జమిలి ఎన్నికల ప్రతిపాదనలను ఆమోదించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే సమయం చాలా పట్టే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. 2029 ఎన్నికలకు జమిలి ఎన్నికలు జరిగే అవకాశముంది. 2029 ఎన్నికలు జరిగితే మాత్రం తెలంగాణలో రేవంత్ రెడ్డి రొట్టె విరిగి నేతిలో పడినట్లే. మరో ఏడాది పదవీ కాలం కలసి వస్తుంది. జమిలి ఎన్నికలు జరపాలంటే మరో ఏడాది పాటు ప్రభుత్వ పాలనను పొడిగించాల్సి ఉంటుంది. అదే జరిగితే రేవంత్ రెడ్డి మరో ఏడాది పాటు అదనంగా ముఖ్యమంత్రిగా వ్యవహరించనున్నారు. నిజానికి తెలంగాణలో 2028లో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే జమిలి ఎన్నికలను 2029 లో జరపాలని నిర్ణయిస్తే మాత్రం తెలంగాణకు కూడా మరో ఏడాది పాటు పాలన గడువును పెంపొందించాల్సి ఉంటుంది. మొత్తం మీద జమిలి ఎన్నికలు జరిగితే ఎవరి మాట ఎలా ఉన్నా ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి అదనంగా మరో ఏడాది ముఖ్యమంత్రిగా కొనసాగే వీలుందంటూ సోషల్ మోడియాలో పోస్టులు దర్శనమిస్తున్నాయి.

## లక్ష్మి గణపతి మినీ లారీ ఓనర్స్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్లోని లక్ష్మి గణపతి మినీ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. వరసిద్ధి వినాయక చవితి మహోత్సవ వేడుకల ముగింపులో భాగంగా యూనియన్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి గణపతి మినీ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నార్ని త్రిమూర్తులు, ఉపాధ్యక్షులు నడింపల్లి సతీష్ కుమార్, సెక్రెటరీ జొన్నల సుబ్బారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కమీషన్ల కోసమే శ్రీవారి లడ్డూ కల్తీ

తిరుమల లడ్డూ వివాదంపై ఏపీ మంత్రి సత్యకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల ఆలయ పవిత్రతను మాజీ సీఎం జగన్ తగ్గించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కమీషన్ల కోసమే శ్రీవారి లడ్డూ కల్తీకి పాల్పడ్డారని ఆరోపించారు. తిరుమల లడ్డూకు వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు వాడారని ల్యాబ్ రిపోర్టులో వెల్లడైందన్నారు. ఈ అవినీతి సొమ్ము జగన్ ఖాతాల్లోకి వెళ్లిందని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి నిందితులను జైలుకు పంపాలని సత్యకుమార్ డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రకు భంగం కలిగించేలా చేయడం క్షమించరాని నేరమన్నారు. గత పాలకులు టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా వాడుకున్నారని ఆరోపించారు. టీటీడీ నిధులను కూడా దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు అక్కినేని

### - మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండేల మారుతి

యావత్ తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు అక్కినేని నాగేశ్వరరావు అని ఆయన శత జయంతి వేడుక లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండేల మారుతి కొనియాడారు.శుక్రవారం మంథని పట్టణంలోని మంథని విద్యార్థి యువత అనుభంద శాఖ గౌతమీ కళా రవళి సమాధ్వర్యం లో అక్కినేని శత జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ వ్యవహర్త కొండేల మారుతి ఈ సందర్భంగా అక్కినేని జీవన ప్రస్థానం పై ప్రసంగించారు.ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుబోగోజు శ్రీనివాస్ సభాధ్యాక్షతన కోనసాగిన వేడుకలో ప్రాదేశిక కళాకారులను సత్కరిస్తు వారికి అక్కినేని శత జయంతి జ్ఞాపికలు గా ప్రశంస పత్రాలను అంద జేసారు.

ముఖ్య అతిథిగా కొండపాక సత్యప్రకాశ్, విశిష్ట వక్తలు గా పోరెడ్డి వెంకట రెడ్డి , బెజ్జంకీ దిగంబర్,ఇరుగురాల ప్రసాద్ ,పూర్వ యంపి డిఓ చిల్లప్పగారి పురుషోత్తం లు పాల్గొన్నారు. మహిళా కాళాకారుల ఔత్సాహికులు రేపాల ఉమా ప్రశంస పత్రాల ఆవిష్కరించి గాయనీలు వాన మామలై అరుణ ,జవహర్ కమారి నృత్య బృంద శిక్షణ లీడర్స్ రావికంటి స్వరూప ,కుక్కడపు పద్మలను సత్కరించారు. గాయకులు సర్వ బాపు ,మాచిడి రవితేజ, కాసర్ల లింగన్న లను ఆహ్వానిత ప్రముఖులు ఘనంగా సన్మానించారు.. అక్కినేని శత జయంతి ఉత్సవాలు నిర్వహణ ప్రక్రియను మంథని లో వేలాది సినీ ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేసారు.

## వైవి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలపై పోలీసులకు పిర్యాదు

**గుంటూరు** టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి.. ఈవో ధర్మ రెడ్డి పై హిందూ సంఘాలు అరండల్ పేట పోలీసులకు ఫిర్యాదు చేసాయి. హైందవ డెవలప్మెంట్ సభ్యులు మాట్లాడుతూ టీటీడీ లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వుని ఉపయోగించడంపై హిందువులగా మేము తీవ్ర మనస్తంకి గురి అయ్యాము. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను పరిగణంలో తీసుకొని చర్యలు చేపట్టాలి. లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు పై ఉపయోగించడంలో బాధ్యులైన వైవి సుబ్బారెడ్డి ధర్మారెడ్డి పై చర్యలు తీసుకోవాలి.
మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి కి తెలియకుండా ఈ పని జరిగి ఉండదు. వేంకటేశ్వర స్వామికి అపరాధం చేసిన నేతలు గతంలో ఏమయ్యారో అందరికీ తెలుసు. తిరుపతి వెళ్లి వెంకటేశ్వర స్వామి ముందు మోకాళ్లపై నిలబడి జగన్మోహన్ రెడ్డి క్షమించమని వేడుకోవాలని అన్నారు.

